జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 84 | హైదరాబాద్, జనవరి 18 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## దావోస్ వేదికగా.. తెలంగాణకు
# పెట్టుబడుల ప్రవాహం




హైదరాబాద్: దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతున్నది. పలు ప్రతిష్టాత్మక సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపాయి. పలు సంస్థలు తమ కార్యకలాపాలను రెట్టింపు చేయనున్నట్లు ప్రకటించాయి. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ పెప్సికో సంస్థ ఉపాధ్యక్షుడు రాబర్టో అజేవేడోతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో సంస్థ కార్యకలాపాలు రెట్టింపు చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. 2019లో 250 మందితో ప్రారంభమైన గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ సెంటర్‌లో ప్రస్తుతం 2800 మంది ఉద్యోగులు పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఖ్యను 4వేలకు పెంచనున్నట్లు చెప్పారు. **(మిగతా 2లో..)**

## బహుజన రాజ్యాధికారం
# సాధించడంలో యువత పాత్ర కీలకం

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారం సాధించడంలో యువత పాత్ర చాలా కీలకం అన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు.బాగ్ లింగంపల్లి సుందరయ్య భవన్ లో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అవగాహనా సదస్సు, సంతకాల సేకరణ అన్న అంశం పై ఇష్టాగోష్టి కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్స్ ఆశయాలు నచ్చి ఈ మధ్యే పార్స్ లో చేరిన యువనాయకుడు,అఖిల్ ఇండస్ట్రీస్ అధినేత డాక్టర్ కందుల చందు అధ్యక్షత వహించగా ప్రముఖ గాయకుడు జయరాజ్ మరో అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ...**

పార్స్ ఆవశ్యకత ఏంటో , బహుజనుల కొరకు ప్రభుత్వాలు ఎందుకు పనిచేయట్లేదో బహుజనులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ప్రతీ ఒక్క నాయకుడి ఆస్తులు పెరిగాయని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనదేశం అత్యంత దీన స్థితిలో ఉందని, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వాతంత్ర్యం సాధించిన సింగపూర్ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కులాలను విడదీసి తన్నుకోమని చెపుతున్నారని, మనువాద సిద్ధాంతంతో ప్రజల మధ్య భేదాభిప్రాయాలను తెస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్నారని, **(మిగతా 2లో..)**

## ప్రభుత్వ వైద్య సేవల్లో మూడో స్థానంలో తెలంగాణ : హరీశ్ రావు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య సేవల్లో దేశంలో మూడో స్థానంలో తెలంగాణ ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. రెండో విడత కంటివెలుగు కార్యక్రమం అమలు, నిర్వహణ గురించి ఆయన మాట్లాడుతూ.. అంధత్వ నివారణ చర్యలో భాగంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. కంటి చూపు కోల్పోయిన వాళ్లకు ఈ పథకం భరోసా అని, పేద ప్రజల్లో రెటినోపతి సమస్య తీవ్రంగా ఉందని ఆయన చెప్పారు. అందుకని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని రాష్ట్ర ప్రజలను కోరారు. 100 రోజుల్లో 1.54 కోట్లమందికి పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పారు. రీడింగ్ గ్లాస్ అవపరమైన వాళ్లకు అదే రోజు కళ్ల జోడు ఇస్తామని చెప్పారు. దాదాపు 30-35 లక్షల రీడింగ్ గ్లాసెస్, 20-25 లక్షల ప్రిస్క్రైబ్డ్ కళ్లజోళ్లు అవసరమయ్యే అవకాశం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. **(మిగతా 2లో..)**

## హైదరాబాద్‌లో జీ20 సమావేశాలు..
### భద్రతపై డీజీపీ ఉన్నత స్థాయి సమీక్ష



హైదరాబాద్ : నగరంలో ఈ నెల 28 నుంచి జూన్ 17 మధ్య అత్యంత ప్రతిష్టాత్మక జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతపై కార్యాలయంలో డీజీపీ అంజనీకుమార్ అధ్యక్షతన జీ-20 సెక్యూరిటీ సమన్వయ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర సీనియర్ పోలీస్ అధికారులతోపాటు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రపంచంలోని 85 శాతం జీడీపీ, 75శాతం గ్లోబల్ వాణిజ్యాన్ని శాసించే 29 దేశాలు సభ్యులుగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మక జీ-20 దేశాల అధినేతల అత్యున్నత సమావేశం ప్రధాని నేతృత్వంలో సెప్టెంబర్‌లో జరుగనుందని తెలిపారు. ఈ అత్యున్నత సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాల్లో 215 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆరు సమావేశాలు జరగనున్నాయని వెల్లడించారు. జనవరి 28న తొలి సమావేశం జరగనుండగా, మార్చి 6,7, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, జూన్ 15, 16 ,17న వివిధ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో వర్కింగ్ గ్రూవ్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. **(మిగతా 2లో..)**



## నిషేధిత మాదకద్రవ్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలి: ఎన్.సి.పి.సి.ఆర్. చైర్పర్సన్ ప్రియాంక కనుంగు



మంచిర్యాల బ్యూరో, జనవరి 17, ప్రజాపాలన :నిషేధిత మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎన్.సి.పి.సి.ఆర్. చైర్పర్సన్ ప్రియాంక కనుంగు అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి జాతీయ బాలల హక్కుల కమీషన్ వారు బాలలలో మాదక ద్రవ్యాలు, వాటి దుష్పరిణామాలు, నియంత్రణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, బాలల హక్కుల సంఘాలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకు ఎన్.సి.పి.సి.ఆర్. రూపొందించిన 18 అంశాలపై కూలంకశంగా చర్చించారు. పిల్లలు ఎవరు కూడా మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, జూనియర్ కళాశాలల విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి వైన్షాపులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వయస్సు అర్హత లేని వారికి పొగాకు ఉత్పత్తులు, వైన్షాపులు, డ్రగ్స్ విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నామని, మారుమూల గ్రామాలు, పురపాలక సంఘాలలో ప్రజలకు తెలిసే విధంగా వివిధ ప్రసార సాధానల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కె. చిన్నయ్య, సి.డబ్ల్యు.సి. చైర్మన్ వాహిద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎన్.ఆనంద్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, జిల్లా ఆబ్కారీ, మద్యపాన నిషేధిత శాఖ అధికారి, సెక్టోరల్ అధికారి సర్దార్ అలీ, డి.ఈ.ఎం.ఓ. వెంకటేష్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్ అటెన్షన్ డే





ఆల్ ఇండియా BSNL పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
ఆల్ ఇండియా రిటైర్డ్ BSNL ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్
DoT-BSNL పెన్షనర్స్ అసోసియేషన్ కేరళ
రిటైర్డ్ టెలికాం ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఢిల్లీ
రిటైర్డ్ టెలికాం ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముంబై
మహానగర్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముంబై ఆందోళన కార్యక్రమం రెండవ దశ 1వ దశ ఆందోళన 19.12.2022న "కాల్ అటెన్షన్ డే" దేశం అంతటా ప్రదర్శన నిర్వహించడం ద్వారా విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు సభ్యులందరికీ అభినందనలు. 2ఎన్ యొక్క ప్రోగ్రామ్‌ను కొద్దిగా సవరించడానికి కొన్ని ఫీల్డ్ యూనిట్‌ల నుండి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, ఇప్పుడు ఈ క్రింది విధంగా నిర్ణయించబడింది: (మొత్తం భారతదేశంలో తీవ్రమైన చలితో సహా కొన్ని ఇబ్బందుల కారణంగా) 17 మరియు 18 జనవరి 2023 1000 గంటల నుండి 1400 గంటల వరకు అన్ని సిసిఎ కార్యాలయాలు మరియు ఎస్ఎస్ఏ ప్రధాన కార్యాలయాల ధర్నా. ధర్నా ప్రారంభం,చివరిలోశక్తివంతమైన ప్రదర్శనను నిర్వహించారు

## దావోస్ వేదికగా.. తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదిలో అదనపు ఉద్యోగులను నియమించుకోవడంతో పాటు సంస్థ కార్యకలాపాలను భారీగా విస్తరిస్తామని చెప్పారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్ విస్తరణతో పాటు రాష్ట్రంలో పెప్సీకో ఇతర విభాగాల విస్తరణ అవకాశాలపై రాబర్ట్‌తో కేటీఆర్ చర్చించారు. పెప్సికో నిర్ణయంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.

**రూ. 750కోట్లతో అలాక్స్ పెట్టుబడి**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అలాక్స్ సంస్థ ముందుకు వచ్చింది. బ్యాటరీల తయారీలో అలాక్స్ సంస్థకు ఎంతో పేరుంది. రూ. 750కోట్లతో మల్టీ గిగావాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో లిథియం ఐరన్ ఫాస్పేట్ యాక్టివ్ బ్యాటరీలు ఉత్పత్తి చేయనున్నారు. దావోస్‌లో కేటీఆర్ సమక్షంలో అలాక్స్ సంస్థ ప్రతినిధులు, తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

# బహుజన రాజ్యాధికారం సాధించడంలో యువత పాత్ర కీలకం





















(మొదటి పేజీ తరువాయి)

సెక్యులర్ అనే పదవే తీసివేయాలని కొందరు చూస్తున్నారని, రాజ్యాంగాన్ని మార్చే పరిస్థితి వస్తే బహుజనులకు స్థానం లేకుండా పోతుందని ఆయన తెలిపారు. దేశం బాగుపడాలంటే బహుజనుల భవిత మారాలన్నారు. ఏ పార్టీ పాలించినా బహుజనుల తలరాత మారలేదన్నారు. మండల్ కమీషన్, బిసిల కుల జనగణన, సచార్ కమిటీ ఆదేశాలు ఏవి అమలు పరచలేదన్నారు. ప్రజల్లో ఆలోచన రేకెత్తించాలనే పార్స్ ఏర్పాటు చేశామని, బహుజనులు ఐకమత్యంగా ఉంటే రాజ్యాధికారం ఎలా సాధించగలవెూ పార్స్ చూపిస్తుందన్నారు. ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనార్టీ లకు అధికారం నేటికీ అందని ద్రాక్షగా మిగిలిందని, అత్యధిక జనాభా ఉన్న బిసినే ముఖ్యమంత్రిని చేయాలన్నది పార్స్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ప్రతీ ఒక్క కులం నుండి చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉండాలని, ఏడు కులాలతో ఒక కమిటీని ఏర్పాటు చేన్తున్నామని, బహుజనులు రాజకీయంగా ఎదిగేందుకు ఒక పొలిటికల్ కమిటీ ని ఏర్పాటు చేసి ఒక్కో నియోజకవర్గంలో ఐదు వేల మంది సభ్యులు కమిటీలో ఉండేలా చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలం పరిధిలో కనీసం రెండు, మూడు కులాలతో ఎం పి టి సి, జెడ్ పి టి సి ల కొరకు కమిటీ లు వేయనున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా అరవై రెండు అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి బహుజన రాజ్యాధికారం సాధించనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర లో ఇప్పటికే 75 నియోజక వర్గాలలో కమిటీలు ఏర్పాటు చేశామని, త్వరలో 175 నియోజక వర్గాలలో కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. ప్రతీ మండల కమిటీలో కూడా ఒక అడ్వకేట్ ఉండాలని, ఆయా మండలంలోని బహుజనుల సమస్యలను పరిష్కరించేలా మీడియా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఎం ఎ ఎం సూత్రం ప్రధాన ఉద్దేశ్యం ఇదేనన్నారు. ఇండియాలో ఏ ఒక్క మీడియా కూడా బహుజనుడిని యజమానిని చేయలేదని, మాస్టర్ కీ (అంబేద్కర్ టివి ), స్నేహ, ప్రజాపాలన జాతీయ దినపత్రిక ప్రతీ నియోజక వర్గానికి ఒక బహుజనుడిని యజమానిని చేస్తుందన్నారు. మీరెంతో మీకంత మేమెంతో మాకంత అన్న పద్దతిలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ ఇవ్వాలన్నదే పార్స్ లక్ష్యం అన్నారు. కుల రహిత సమాజం ఉంటే దేశం బాగుపడుతుందని,జంతువులు, మొక్కలకు కూడా హైబ్రిడ్ చేసి కొత్త పేరు పెడుతున్నారని, వేరే కులాల వారిని పెళ్లి చేసుకున్న వారికి సమతా కులం అనే కొత్త రిజర్వేషన్ ఇవ్వడం పార్స్ ఉద్దేశ్యం అన్నారు. రాజ్యాంగం మత స్వేచ్ఛ కల్పిస్తున్న ఒక్క ఎస్ సి లకే మత స్వేచ్ఛ లేకపోవడం అన్యాయం అన్నారు. పది లక్షల మంది పార్స్ ఆశయాలు ఇష్టపడే వారితో సంతకాలు సేకరించి బహుజన ఉద్యమాన్ని నిర్మిద్దామని, రాజకీయ పార్టీ ని ఏర్పాటు చేద్దామన్నారు. డాక్టర్ కందుల చందు ఆధ్వర్యంలో మార్చి 31 లోపు ప్రతీ ఒక్క నాయకుడు లక్ష సంతకాలు సేకరించాలన్నారు.

**డాక్టర్ కందుల చందు మాట్లాడుతూ...**

సరైన దశ దిశా చూపించే మార్గదర్శులకు యువత ఎప్పుడు వెన్నంటే ఉంటుందన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం నిస్వార్థంగా, పార దర్శకంగా పోరాటం చేస్తున్న డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆశయాలు నచ్చే ఆయన వెంట నడవడానికి బహుజన యువత సిద్ధంగా ఉందన్నారు. మహనీయుడు పూలే జీవితం ఆధారంగా త్వరలో ఒక సినిమాను నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా పార్స్ సిద్దాంతాల రూపకల్పన చేశారని, ఈ సిద్దాంతాలు బతకాలని బిసి ముఖ్యమంత్రి, మహిళలకు రిజర్వేషన్లు భావి తరాలకు బంగారు బాటలవుతాయని అన్నారు. పది లక్షల సంతకాలతో బహుజనుల భవితవ్యం మారుద్దామని ఈ దిశగా అడుగులేన్తున్న కటికల శివ భాగ్యారావు కు మద్దత్తుగా కదిలి రావాలని బహుజన యువతకు ఆయన పిలుపునిచ్చారు. డబ్బు, భయానికి లొంగకుండా అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులే ఆదర్శంగా బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దాం అన్నారు. ప్రతీ ఒక్కరు బరువుగా కాకుండా భాధ్యతగా భావించి పార్స్ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.

**ప్రముఖ రచయిత, గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ...**

బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అద్భుతమైన వేదికను శివ భాగ్యారావు ఏర్పాటు చేశారన్నారు. శివ భాగ్యారావు లాంటి వారు ప్రతీ జిల్లాకు ఒకరు ఉంటే బహుజన రాజ్యాధికారం తప్పకుండా సాధిస్తామన్నారు. అంబేద్కర్ రచనలు చదివే తాను పాటలు రాయడం మొదలు పెట్టానన్నారు. బహుజనుల్లో చైతన్యం రాకుండా చేయడం కోసం ప్రభుత్వ , ప్రైవేట్ రంగంలో నియామకాల్లో బహుజనులకు దక్కనీయలేదన్నారు. ఇప్పుడు కూడా చైతన్యం కాకపోతే భవిష్యత్ తరాలు కూడా నిర్వీర్యం అవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన తన పాటలతో అందరిని అలరించారు.

ఈ సందర్భంగా యువ నాయకుడు డాక్టర్ కందుల చందును పార్స్ ఎపి కోశాధికారి గురజాల శ్రీనివాస్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పార్స్ ఎపి ఇంచార్జ్ నమ్మి అప్పారావు, తెలంగాణ ఇంచార్జ్ నాగుల శ్రీనివాస్ యాదవ్, నేరెళ్ల కోటేశ్వరరావు, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మ,అంబేద్కర్ ఛానల్ ఎం డి కటికల క్రాంతి కుమార్, గుంజి నరసింహ రావు, ప్రొఫెసర్ రవి ప్రసాద్, ప్రజ్యోత్ కుమార్, కోటయ్య, ప్రొఫెసర్ రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జీ20 సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశాలకు మంత్రులు, కార్యదర్శులు, జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారులు, నుంచి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాలు సజావుగా, ఎలాంటి భద్రతాపరమైన అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు భద్రతా విభాగాల మధ్య సమన్వయం అవసరమని అంజనీకుమార్ అన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ఉన్నతస్థాయి ప్రతినిధులు నగరంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల్లో విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో సమర్థవంతమైన సమన్వయం కోసం అంతర్గత వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి యాంటిడేన్స్‌లను పక్కాగా పరిశీలించాలని కోరారు. ప్రధానంగా ఎయిర్‌పోర్ట్, ప్రతినిధులు బస చేసే హొటళ్లు, సమావేశాలు జరిగే ప్రాంతాల్లో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని హైదరాబ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు నగరంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీజీలు అభిలాష బిస్త్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ కుమార్, నాగిరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ సుధీర్ బాబు, హెూం మంత్రిత్వ శాఖ ఎస్ఐబీ డీడీ సంబల్ దేవ్, రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్ట్ జీఎస్ఓ భారత్ కందార్, డిప్యూటీ పాస్ పోర్ట్ ఆఫీసర్ ఇందు భూషణ్ లెంక, ఎన్డీఆర్ఎఫ్ దామోదర్ సింగ్, సీఐఎస్ఎఫ్‌కు చెందిన సింగన రామ్, ఎన్ఎస్‌జీ కల్నల్ అలోక్ బిస్త్, జీఏడీ ప్రోటోకాల్ అధికారి కే తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవల్లో మూడో స్థానంలో తెలంగాణ : హరీశ్ రావు


(మొదటి పేజీ తరువాయి)

**ఒక్కో బృందంలో..**

కంటి వెలుగు పరీక్షలు చేసే ఒక్కో బృందంలో ఒక వైద్యాధికారి, ఒక అప్టోమెట్రిస్ట్, ఇద్దరు లేదా ముగ్గురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఉంటారని హరీశ్ రావు తెలిపారు. 1500 టీమ్‌లతో పరీక్షలు నిర్వహిస్తామని, రోజుకు ఒక్కో వైద్య బృందం 150 నుంచి 100 మందిని పరీక్షిస్తుందని, ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మందులు, కళ్లద్దాలు చేరాయని ఆయన వెల్లడించారు. ప్రజుల షెడ్యూల్ ప్రకారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి కంటివెలుగు ఆహ్వాన పత్రిక అందేలా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆయన ఆదేశించారు. అంతేకాదు వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేస్తామని అన్నారు. కంటి వెలుగు క్యాంపులకు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని మంత్రి సూచించారు.

**ప్రతి గ్రామ పంచాయతికి రూ. 1000**

క్యాంప్ నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతికి వైద్య ఆరోగ్యశాఖ నుంచి రోజుకు రూ. 1000, క్యాంప్‌లోని డాక్టర్ల బృందానికి రూ.1500 ఇస్తామని మంత్రి వెల్లడించారు. తొలి విడత కంటి వెలుగును 2018 ఆగష్టులో మెదక్ జిల్లా మల్కాపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించామని గుర్తు చేశారు. కోటి 50 లక్షల మందికి పరీక్షలు చేసి,51 లక్షల మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించామని హరీశ్ తెలిపారు. మొదటి దశలో చైనా నుంచి కళ్లజోళ్లు తెప్పించాం. కానీ ఈసారి తెలంగాణ కంపెనీల నుంచి కళ్లజోళ్లను కొనుగోలు చేశామని మంత్రి చెప్పారు.



**పార్స్ ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి. అప్పా రావు 63 వ జన్మదినం సందర్భంగా,స్నేహ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోస్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ పార్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యా రావు,పార్స్ యువనయకులు డాక్టర్ కందుల. చందు,గుంజి నరసింహా రావు,జి. పద్మా శర్మ,గురజాల.శ్రీనివాసరావు, రమిసెట్టీ.బా లు, యర్రా సత్య నారాయణ, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.**



## అంబేద్కర్ ప్రజా సంఘం షాబాద్ మండల కార్యదర్శిగా కళ్లెం ఆనంద్



షాబాద్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం,బోడం పహాడ్ గ్రామంలోని అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం లు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల కోసం కోరారు. అసమానతల సమాజంలో సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని అన్నారు. అంబేద్కర్ గారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు చేసిన పోరాటాన్ని, త్యాగాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడం పహాడ్ గ్రామ అధ్యక్షుడు నవీన్,మండల నాయకులు యాదయ్య,నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం బోడం పహాడ్ గ్రామ అధ్యక్షులుకొత్తపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చర్లగూడెం శివ శంకర్, ప్రధాన కార్యదర్శి కె. శేఖర్, కార్యదర్శి రావులపల్లి రవి కిరణ్,కోశాధికారి కే నరేష్, మాజీ అధ్యక్షుడు కే బందీశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సభ్యులు కే నర్సింలు ఎండి రఫిక్, ఆర్ వెంకటేష్, జి శ్రీనివాస్, ఎండి ఇనాయత్, టి కృష్ణ, కె శ్రీధర్, ఆర్ రవీందర్, ఎస్ ఆంజనేయులు, ఎస్ బంటి, కె స్వామినాథ్, కే బాల్రాజ్, పాల్గొన్నారు.

## కోమటిడి శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రముఖులు: మధిర సేవా సమితి కమిటీ సభ్యులు



మధిర రూరల్ జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుమధిర సేవాసమితి ఉపాధ్యక్షులు, శ్రీ మృత్యుంజయ స్వామివారి దేవస్థానం మాజీ అధ్యక్షులు, గీతా మందిర్ ఉపాధ్యక్షులు, మిత్రుడు, నిగర్వి, నిరాడంబరుడు, నిత్య సేవకుడు, శ్రీ కోమటిడి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా చిరు వ్యాపార సంఘం అధ్యక్షులు ప్రజాపాలన స్నేహ నియోజవర్గం ఇంచార్జ్ మధిర సేవా సమితి కమిటీ మిత్రులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీనివాసరావు సేవలు ఆధ్యాత్మికతో పాటు,వారు నిరుపేదలకు ఆర్థిక సహాయ సహాకారం చేయుటలో ముందుండి, నేనున్నానంటూ నిరుపేదలకు భరోసా కల్పిస్తూ, అనేక సేవా కార్యక్రమాలలో ఆర్థిక వితరణ చేసినారు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అన్నివేళలా ఆశీస్సులు అందించాలని మనస్ఫూర్తిగా తెలిపారు ఈ సందర్భంగా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనివాసరావు అనేక సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు పాల్గొంటూ ప్రజల మనసుల్లో ప్రజాభిమానిగా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ప్రజా మనిషి అభిమానం ఉన్నత కాలం నిండు నూరేళ్ల ఆయుష్ తోఉండాలని వారి అభిమానిగా సంతోషిస్తూ జన్మదిన శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు కోన నరసింహారావు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ: వికారాబాద్ జిల్లా కలెక్టర్ కె.నిఖిల



వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజాపాలన : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా వికారాబాద్ జిల్లా గ్రూప్ 2 నుండి గ్రూప్ 4 ఉద్యోగాల కొరకు ఉచిత ఫౌండేషన్ కోర్స్ అందజేయబడునని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కె.నిఖిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న వివిధ ఉద్యోగాల నియామక ప్రక్రియలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా వికారాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో డిగ్రీ, మరియు పిజీ విద్యార్హత గల ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ 2 నుండి గ్రూప్ 4 నియామకాల కొరకు మూడు నెలల పాటు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కే. నిఖిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కోచింగ్ స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్ యందు నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించబడుతుందని, కోచింగ్ సమయంలో వారికి మధ్యహ్న భోజన సదుపాయంతో పాటు ఉచితముగా అవసరమైన స్టడీ మెటీరియల్ అందచేయబడుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్.సి. యువతీ యువకులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొనేందుకు ఈ నెల 17 నుండి 31 వరకు %షష్.ంర్బసఎషఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ% ఆన్-లైన్ ద్వారా తమ ధరఖాస్తు నమోదు చేసుకోగలరని తెలియజేసినారు. ఆన్-లైన్ ద్వారా ధరఖాస్తు నమోదు చూసుకున్న అభ్యర్థులకు మాత్రమే అర్హులని, పూర్తి వివరాలకు 9573859268 ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

## పర్వేద సుజాతకు డాక్టరేట్... అభినందించిన అవినాష్ రెడ్డి



ప్రజాపాలన షాబాద్ ::షాబాద్ మండలానికి చెందిన పర్వేద సుజాతకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. మండలంలోని ముద్దెంగూడ గ్రామానికి చెందిన పర్వేద సుజాత ప్రస్తుతం సంగారెడ్డి లోని డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తుంది. స్థానిక పి ఆర్ ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, నగరంలోని కోఠి మహిళా కళాశాలలో డిగ్రీ , ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ పూర్తి చేసిన సుజాత జూనియర్ లెక్చరర్ గా పనిచేసి, ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారు. రాజనీతి శాస్త్రంలోని లిఅంతర్జాతీయ సంబంధాలపైలి పరిశోధనలో చేరిన సుజాత ప్రొఫెసర్ బెంజిమిన్ ఆధ్వర్యంలో లిభారత – మయన్మార్ ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య వ్యాపారం – సవాళ్లు, అవకాశాలులి అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ను ప్రధానం చేసింది. లిభారత – మైయన్మార్ సంబంధాలపైలి భారత దేశంలో పరిశోధన చేసిన మూడవ పరిశోధకురాలుగా సుజాత తన ఘనతను సాధించింది. డాక్టరేట్ పొందిన సుజాత తనకు తన కుటుంబ సభ్యులు, స్థానిక పిఆర్ఆర్ కళాశాల లో చదవడం ఎంతో ప్రోత్కంహాగా నిలిచిందని చెప్పారు. జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, స్థానిక పిఆర్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచ్ సుదర్శన్, సహకార సంఘం డైరెక్టర్ నర్సింలు, తదితరులు సుజాతను అభినందించారు.

## అభివృద్ధిని వివరించేందుకు పార్టీ కొర్యక్రమాలు సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 17 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషకరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన నియోజకవర్గ ర బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమస్యలు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆరిలస్ ప్రభుత్వం తెలంగా – ఇలా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరెక్కడా అమలుకావడం లేదన్నారు. తెలంగాణ రాకముందు కరెంటు, రోడ్లు, మంచినీరు సతులు ఏవిధంగా ఉండేవో ప్రజలకు గుర్తుచేయవలసిన భాద్యత మనపై ఉందన్నారు. గ్రామాలలో నేడు పెంటకుప్పలు, పాడుబడిన ఇండ్లులేవని పచ్చని పల్లెసీమలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. ఇంటింటికి శుద్ధమైన త్రాగునీరు, 24 గంటలు కరెంటు, చెత్తసేకరణకు ట్రాక్టర్లు, పల్లె ప్రకృతివనం, స్మశానవాటికలు, పల్లెనర్సరీలు, సిమెంటు రోడ్లు తదితర మౌళికవసతుల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో నంబరమనగా నిలిచిందని చెప్పారు. మున్సిపాలిటీలకు విరివిగా కోట్ల రూపాయలు. రాబడుతూ ప్రణాళిబిద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మరోవైపు రైతుబంధు, రైతులీమా, కక్య లక్ష్మి, %ఖజ=%. ఓట్టు, సియం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య – లక్ష్మి, విద్యార్థులకు సన్నబియ్యం భోజనం, ఆసరా పించన్లు, కులవృత్తులకు చేయనాత తదితర సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచేయని అన్నారు. వీటిని ప్రజలకు వివరించడానికి పార్టీ కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. తాను మున్సిపల్ కాలనీలలో సమావేశాలు నిర్వహిస్తానని, ఈనెల 22 నుండి మంచిరెడ్డి మండలాల వారిగా ప్రపతి నివేదన రోగయాత్ర చేపడుతారని, శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా కంథాలను, చైన్ సత్తు వెంకటరమూరెడ్డి, రైతుబంధు అద్యక్షుడు వండేటి లక్ష్మారెడ్డి, సోముల కృష్ణారాడ్ వైస్ చెల్లెన్ ఇత్తకుర్మసత్తయ్య, మార్కెట్ కమిటి వైరెస్ ఏర్పుల చంద్రయ్య, మాణీనక్ అంది ఎంపిపి ప్రదేష్, మండల పార్టీ అద్యక్షులు కర్నాటి రమేష్, చీరాలరమేష్, జ్ఞానేశ్వర్, వెరీ బుఫరాములు, కిషన్ గౌడ్, మున్సిపల్ అర్చక్షులు సిద్దంకి కృష్ణారెడ్డి, కొప్పు జంగల్పు, అమరేందర్,

## ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించాలి: సామేలు



మధిర ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం, జనవరి 17: విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 27వ వర్ధంతిని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని మండల పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దోమందుల సామేలు కోరారు.మంగళవారం ఎర్రుపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత బుధవారం ఉదయం 10 గంటలకు మండల పార్టీ కార్యాలయంలో మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పిస్తారని అన్నారు.అనంతరం అనాథ శరణాలయంలో పేదలకు పాలు,పండ్లు, రొట్టెలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరుకానున్నారని తెలిపారు.ఆ తర్వాత అన్ని గ్రామాలలోని గ్రామ తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో జరిగే వర్ధంతి కార్యక్రమాల్లో మండల నాయకులు పాల్గొంటారని తెలిపారు.కనుక ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఇట్లు మండల అధ్యక్షులు దోమందుల సామేలు మండల కార్యదర్శి గురజాల సత్యనారాయణ .

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్




కోరుట్ల, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి):పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 15 చెక్కులు 15 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందించారు. మరియు కోరుట్ల పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి తిలక్ హాస్పిటల్ ఖర్చుల సహాయం కోసం 1,25,000 విలువగల ఎల్ఓసిని మంగళవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు, ఎంపీపీ తోట నారాయణ,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మరియు మండల అధ్యక్షులు అన్నం అనిల్ , దారిశెట్టి రాజేష్ , మరియు ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని ప్రణాళికబద్దంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జనవరి 17 ,ప్రజాపాలన: కంటి వెలుగు 2వ విడత కార్యక్రమ నిర్వహణ కొరకు రూపొందించిన కార్యచరణ ప్రకారంగా ప్రణాళికబద్దంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడుతో కలిసి వైద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కంటి వెలుగు వైద్యులు, మండల పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారులతో కంటి వెలుగు సన్నాహక ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీసు, వైద్య-ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో కంటి వెలుగు శిబిరాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ కొరకు జిల్లాలో 40 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బృందంలో టేబుల్ వారిగా నియమించిన సిబ్బంది వారికి కేటాయించిన విధులను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాలలో 150 మందికి, పట్టణ ప్రాంతాలలో 200 మందికి పరీక్షలు నిర్వహించాలని, రోజు వారిగా కంటి సమస్య ప్రకారం కంటి అద్దాల పంపిణీ చేపట్టాలని అన్నారు. ఈ నెల 19న తేదీన ఉదయం 9 గం॥లకు జిల్లాలో ఏర్పాటు చేసిన 40 కంటి వెలుగు శిబిరాలను ఒకేసారి ప్రారంభించేందుకు ఆయా స్థానిక ప్రజాప్రతినిధుల వివరాలను అందించగా, సమయానికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి శిబిరం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ముందస్తుగా ప్రతి ఒక్కరు తమ ఆధార్కార్డుతో శిబిరానికి హాజరయ్యే విధంగా టాం-టాం చేయించాలని తెలిపారు. కంటి శిబిరాల నిర్వహణ కొరకు రూపొందించిన కార్యచరణను ప్రణాళికబద్దంగా అమలు చేయాలని, మంచిర్యాల, బెల్లంపల్లి డివిజన్లలో ఒక అదనపు సిద్ధంగా ఉంచాలని, జిల్లాకు కేటాయించిన క్వాలిటీ ఆఫీసర్ అన్ని శిబిరాలను పర్యవేక్షించాలని తెలిపారు. శిబిరం నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే నోడల్ అధికారికి సమాచారం అందించాలని, సాంకేతిక లోపాలు తలెత్తినట్లయితే జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం లో సంప్రదించాలని తెలిపారు.

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 18, జనవరి 2023

# పెనుమార్పుకు నాంది కేసీఆర్ ప్రశ్నలు


బుద్ధుని వంటి తత్వవేత్తల ఆలోచనల దారులలో బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అన్న మానవీయ సమాజం మనది. అణచివేతల ఆలోచనలను తిప్పికొట్టి బహుజనావళి ఆకాంక్షలకు రూపమిచ్చిన జ్యోతిబాపూలే, అంబేడ్కరుల సర్వమానవ సమానత్వాన్ని ప్రభోదించిన దేశం మనది. సత్యాగ్రహ దీక్షలు, ఉప్పుసత్యాగ్రహాలు, స్వదేశీ సంపదలను రక్షించే ఉద్యమాలు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతిబింబంగా దేశం వర్ధిల్లాలని పోరుచేసి ప్రాణాలర్పించిన మహాత్మాగాంధీ ప్రభోదాలు మార్మోగిన దేశం మనది. అలాంటి దేశం ఇట్ల ఎందుకైంది? ప్రపంచానికే నాగరికత నేర్పిన దేశం మనది. సకల సంపదలున్న సంపన్న దేశం మనది. ప్రపంచ దేశాలన్నీ మన దేశం వైపుకు బారులు తీరాల్సిన సమయంలో మనమే అభివృద్ధి చెందిన చిన్న దేశాల దగ్గరికిపోయి వాళ్ళ అభివృద్ధి ముందు సాగిలపడే దశ ఎందుకొచ్చిందన్నదే దేశాన్ని తొలుస్తున్న ప్రశ్న. అన్ని వసతులు, వనరులున్న దేశానికి ఈ దుస్థితి ఎందుకు? ఏ అమెరికానో, ఆస్ట్రేలియానో, సింగపూరో వెళితే గానీ జీవితాన్ని అందంగా మలుచుకోలేమనే దశకు యువత ఎందుకు చేరుకుంటున్నది?తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకొల్పిన వెయ్యికి పైగా గురుకులాలను అత్యుత్తమ విద్యాలయాలుగా తీర్చిదిద్దుకునేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, మొత్తం సమాజం కలిసి కృషి చేయాల్సి ఉంది. అట్టడుగు వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఇంతగా కృషి చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో బహుజన వర్గాలకు మేలు చేసేందుకు, వారిని స్వతంత్రంగా నిలబెట్టేందుకు ఎన్నెన్నో పథకాలను చేపట్టి అమలు జరుపుతున్నారు. ఇప్పటివరకు విస్మరించబడిన జాతుల కులాల వారిని అక్కున చేర్చుకుని వారిని ఆర్థిక శక్తులుగా మార్చేందుకు 'దళిత బంధు' లాంటి పథకాలను తీసుకువచ్చారు. బహుజన వర్గాలను ఓటు బ్యాంకులుగా మార్చి దేశాన్ని నిర్వీర్యం చేసిన దశ నుంచి దేశాన్ని ఉత్పాదక శక్తిగా మార్చేందుకు కృషి ప్రారంభమైంది. ఈ పని సమూల సామాజిక మార్పుకు దోహదం చేస్తుంది. కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో పాలనా రంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులు మొత్తం దేశానికే తలమానికంగా మారాయి. ఇక్కడ జరుగుతున్న వేగవంతమైన మార్పులను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నది. మంచి కోసం, మంది కోసం నిలబడ్డ నాయకుని వెనుక మొత్తం సమాజం నిలబడే సంస్కృతి భారతీయ సమాజంలో అనాదిగా కొనసాగుతూ ఉంది. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు, కొత్త దిశానిర్దేశం చేసేందుకు ముందుకు వచ్చిన కేసీఆర్ వెనుక దేశమే నిలిచే చారిత్రక సందర్భానికి తెలంగాణ నేల భూమిక కావటం కొత్త మలుపు. దేశంలో కమ్ముకొస్తున్న చీకట్లను పారద్రోలుతూ రెండేళ్లలో వెలుగుల భారతంగా మార్చి దేశమంతా రైతన్నలకు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు అడుగులు వేస్తానంటున్న కేసీఆర్ ఆలోచనల వెనుక దేశమంతా నిలిచి తీరుతుంది. 'ఇన్నేళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశంలో ఇంత దారుణ స్థితి ఎందుకుంది, దీన్ని మార్చుకోలేమా?' అని కేసీఆర్ వేస్తున్న ప్రశ్నలను దేశంలోని బుద్ధి జీవులంతా ఆలోచిస్తున్నారు.ప్రజల ఆస్తులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తుంటే ఏం చేద్దామన్న ప్రశ్నకు దేశంలో యువతరం కదిలి తీరుతుంది. దేశంలో నేటికీ అర్ధాకలితో నకనకలాడుతున్న వాళ్లు కోట్ల సంఖ్యలో ఉన్నారంటే స్వాతంత్ర్య ఫలాలు ఏమయ్యాయని ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. అన్ని వసతులు, భూములు ఉండి పామాయిల్, కందిపప్పులను మనం ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ప్రతి ఒక్కరు చర్చించాలి. రైతాంగం దేశ రాజధానిలో 13 నెలలు ధర్నాలు చేసే పరిస్థితిని ఎందుకు వచ్చింది? మేకిన్ ఇండియా ఏమైంది? మన దుకాణాలు ఎందుకు మూతపడిపోతున్నాయి? చైనా దువ్వెనలు జేబుల్లోకి ఎలా వస్తున్నాయి? మన ఇళ్లల్లో చైనా బకెట్లు, మగ్గులు, జగ్గులు, సెల్ఫోనులు, టీవీలు... అన్ని వస్తువులూ ఎట్లా వస్తున్నాయి? మేడిన్ ఇండియా వస్తువులు ఎక్కడ? చేతిలో చైనా తయారు చేసిన మన జాతీయ జెండాను పట్టుకుని 'బోలో స్వతంత్ర భారత్‌కు జై' అంటూ అరిచే పరిస్థితి ఏమిటి? ఎన్నికలు వస్తున్నప్పుడే సరిహద్దు దేశాలతో యుద్ధాలు ఎందుకు వస్తున్నాయి? ఎన్నికలంటే కులమతాల కుంపట్లేనా? ఎన్నికలంటే ఆధిపత్య శక్తుల వికటాట్టహాసాలేనా? దేశ సంపద అంతా కొద్దిమంది సంపన్నుల చేతిలో ఉండటమేమిటి? సగం దేశం ఆకలి పస్తులతో ఉండటమేమిటి? వలసల భారతానికి అడ్డుకట్ట ఎప్పుడు వేస్తారు? దేశంలో నిరుద్యోగ రక్కసి దహించి వేయడమేమిటి? కుల మతాలపై జరిగినంత చర్చ దేశంలో బడుల గురించి ఎందుకు జరగదు? నదులు పొంగుతాయి, నీళ్లు కట్టలు తెంచుకుంటాయి, మరి దుక్కులకు నీళ్లెందుకు అందవు? యువతరం తమ చేతుల్లో ప్రశ్నల కొడవళ్ళు ధరించే సమయం ఆసన్నమైంది.ప్రపంచంలో యువ సంపదలో మన దేశానిది అగ్రస్థానం. యువ నిరుద్యోగ భారతంలో కూడా ప్రపంచంలో అగ్రస్థానం మనమే! యువశక్తుల చేతులు సంపదలు సృష్టించే మహాశక్తులుగా ఎవరు మార్చాలి? ఎప్పుడు మారాలి? నలభై ఏళ్ల కింద 'మారాలి మారాలి మన సమాజము' అని పాడుతుంటే విన్నపాట ఇంకా కాలేజీల్లో పిల్లలు పాడుతూనే ఉన్నారు. ఈ దేశం మారలేదు. ఎటుపోతుందీ దేశం? ఈ ప్రశ్నకు తక్షణ సమాధానం వెతకాలి.

# విశ్వనటుడు-యుగపురుషుడు ఎన్టీఆర్.....

ఆదికాలం నుండీ ఆధునిక యుగం వరకూ, సృష్టిలో, విశ్వ మానవ పరిణామంలో చోటుచేసుకున్న అనేక మార్పులు, వాటికి దోహదం చేస్తున్న మానవ వికాస పరిణామాలు, మరెన్నో వైరుధ్యాల పరిశోధనల సమాచార పుటల సమూహాల కూర్పునే చరిత్ర అనవచ్చు.యుగాల చరిత్ర, తరాల కథల ఆధారంగా, తెరచి, తరచి చూస్తే, ఎన్నో వైభవాలు, మరెన్నో విశాద పతనాలే గాకుండా, ఎందరో విశిష్ట వ్యక్తుల జీవితాలు, స్ఫూర్తినిచ్చే పుటలూ మనకు దర్శన మిస్తాయి.అలాంటి ఓ అద్భుత అక్షర చరిత్రకు ఆద్యుడు "మనిషై పుట్టినవాడు కారాదు మట్టిబొమ్మ.. పట్టుదలే ఉంటే కాగలడు మరోబ్రహ్మ " కవి మాటలు అక్షరాలా నిజం చేసి, తెలుగు కళామతల్లి కీర్తిని, తెలుగు ప్రజలలో రాజకీయ సామాజిక చైతన్యజ్యోతి ని వెలిగించి, చరిత్రలో తానే ఒక చరిత్రగా లిఖించ బడిన మూడక్షరాల పేరు, అభిమానులు ఆత్మీయంగా తమ సొంతం చేసుకుని పిలుచుకునే పేరే ఎన్టీఆర్, అతడే 'నందమూరి తారక రామారావు'.

పరిశ్రమలోకి ఒక వ్యక్తిగా వచ్చి, వ్యవస్థగా ఎదిగి, చరిత్రగా సమాజంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న ఘనత ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమయిందన్నది చరిత్ర సాక్ష్యం. అలాంటి చిరస్మరణీయ చరితార్థుని గురించి ఒక్కసారి గుర్తు చేసుకుందాం...

ఎన్టీఆర్ జననం:



సినిమాల్లోకి ఒక నటుడుగా ముఖానికి రంగులేసుకుని వచ్చి , నటిస్తూ, ఆ నటనకే వన్నెలద్దిన గొప్ప కళాకారుడు తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డడు ఎన్టీఆర్ కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, పత్తిపాడు పంచాయితీ, నిమ్మకూరు గ్రామంలో, 1923సం.. రుధిరోద్గారి నామ సంవత్సరం, శుద్ధ వైశాఖ మాసం, స్వాతి నక్షత్రం, సోమవారం సా.4.23ని. లకు, లక్ష్మయ్యచౌదరి, వెంకట రామమ్మ దంపతుల తొలి సంతానంగా జన్మించాడు. ఆబాలసుందర రూప తేజోమయుడికి తారక రామారావు అని పేరుపెట్టింది మేనమామ కాట్రగడ్డ సూరయ్య. ఇక ఎన్టీఆర్ పుట్టగానే దత్తత తీసుకుని పెంచు కున్నది పెదనాన్న షోకు రామయ్య, పెద్దమ్మ చంద్రమ్మ దంపతులు, ఎందుకంటే వీరికి సంతానం లేనందున ఎంతో ప్రేమతో బాలున్ని పెంచి, చదివించి, ఇంతటి యశోకీర్తికి బీజంవేసిన అమ్మానాన్నలు వీరు.

ఎన్టీఆర్ చిన్నతనం నుండే ఎంతో చురుకుగా, క్రమశిక్షణతో 'రాముడు మంచి బాలుడు' అన్నట్లుగానే పెరిగాడు. పెదనాన్న దగ్గర పురాణాలూ, ఇతిహాసాలు బాగా కంఠతా పట్టాడు. అందుకే ఎన్టీఆర్ కు భారత రామాయణ గాధలమీద మంచి పట్టు వుంది. చదువుపట్ల శ్రద్ధ, ఏకసంతాగ్రాహి. అప్పటికి ఎన్టీఆర్ కుటుంబాలలో ఎవరూ ఉన్నత విద్యావంతులు లేని కారణంగా, ఎన్టీఆర్ ను బాగా చదివించి, గొప్ప ఉద్యోగస్తున్ని చేయాలనే కోరికతో, ఎంతో కష్టపడి పట్టుదలతో డిగ్రీ దాకా చదివించారు పెదనాన్న రామయ్య .

విద్యాభ్యాసం :

1వ తరగతి నుండీ, 3వరకూ ప్రాథమిక విద్య నిమ్మకూరులోనే వీధి బడిలోనూ, 4, 5 తరగతులు పొరుగూరైన రౌరుపూడిలో చదివించాడు. ఇక 6వ తరగతి హైస్కూలు విద్య విజయవాడ మునిసిపల్ బడిలో చేర్పించాలని, అందుకోసం పెదనాన్న కుటుంబం మకాం విజయవాడకు మారింది.అక్కడే 6వ తరగతిలో చేరాడు. అప్పటికే వున్న ఆర్థిక ఇబ్బందులతో చివరికి 7వ తరగతిలో ఎన్టీఆర్ చదువును మాన్పించి, నిమ్మకూరు లోనే వ్యవసాయ పనులు చేసుకుని ఉందామని తండ్రి లక్ష్మయ్య చెప్పగా, పెదనాన్న రామయ్య ససేమిరా ఒప్పుకోలేదు. ఇక చేసేదేమీలేక ఎన్టీఆర్ తల్లి దండ్రులు కూడా నిమ్మకూరు వదలి, విజయవాడకు వచ్చేస్తారు, అక్కడ స్వంతంగా పాల వ్యాపారం మొదలెట్టారు.అనేక వొడిదుడుకుల మధ్య, ఎన్టీఆర్ కూడా కష్టపడుతూ చదువును కొనసాగించాడు, అలా 1940లో మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. ఎన్టీఆర్ ఏడవ తరగతి నుండే తెల్లవారు 2గం లకే నిద్ర లేచి, ఇంటివద్ద పాడి పనులు చేసి, పాలు తీసుకుని ఇళ్లకు వెళ్లి పోసి రావటం, ఇలా తండ్రికి పాల వ్యాపారంలో సాయం చేయటం అలవాటై పోయింది.

చదువుకునే రోజుల్లోనే తమ్ముడు త్రివిక్రమరావుతో కలసి కొన్ని వ్యాపారాలు చేసినా అవేమీ కలసిరాలేదు, మరికొన్ని ఉద్యోగాలు వచ్చినా చేరలేని, చేయలేని పరిస్థితి. 1947లో ఎన్టీఆర్ బి.ఏ. డిగ్రీ పూర్తి చేస్తాడు, పెదనాన్న కోరిక తీరుస్తాడు, డిగ్రీ తర్వాత ఏదోఒక ఉద్యోగం చేసి, సంసారం పోషించుకోవాలని, చేసే ప్రయత్నంలో మద్రాస్ సర్వీస్ కమిషన్ పరీక్షరాసిన 1100 మందిలో, ఎంపికైన 7 మందిలో ఒకరుగా సబ్ రిజిస్ట్రార్ గా ఉద్యోగంలో చేరారు. అయితే అప్పటికే ఎన్.ఏ.టి నాటక సంస్థ ద్వారా జగ్గయ్య, శర్మ, ముక్కామల, నాగభూషణం, శివరాం వంటి మిత్రులతో కలసి నాటకాలు వేస్తుండేవారు.ఇవన్నీ జరుగుతున్న క్రమంలోనే ఎన్టీఆర్ కు సినిమా అనుభవం కోసమని, ఎల్వీ ప్రసాద్ ఒక చిన్న వేషం ఉంది నటించమని చెప్పి, ఆ చిత్ర నిర్మాతలు శ్రీమతి సి.కృష్ణవేణి, మీర్జాపురం రాజా దంపతులకు ఎన్టీఆర్ ను పరిచయం చేస్తాడు.

ఆ చిత్రమే 'మనదేశం' ఎల్వి ప్రసాద్ గారే దర్శకులు, అందులో పోలీస్ ఇన్స్పెక్టర్ గా గెస్ట్ రోల్ లో నటించి కాదు జీవించి, వారిచే శబాష్ అనిపించుకుని, తిరిగి ఉద్యోగానికి వెళ్ళిపోయాడు. ఈలోగా బి.ఏ. సుబ్బారావు గారు 'పల్లెటూరిపిల్ల ' అనే సినిమా తీస్తున్నాము మద్రాస్ కు రమ్మని కబురు చేస్తారు , అప్పటికి మూడు వారాలయింది మంగళగిరిలో ఉద్యోగం చేయబట్టి, ఆఫీస్ వాతావరణం కూడా నచ్చటంలేదు, ఈ పరిస్థితులలో పూర్తి సమయం సినిమాలపైనే దృష్టిపెట్టాలను కున్నాడు. భార్య తారకంతో చెప్పి ఒప్పించి, ఉద్యోగానికి రాజీనామా చేసి, భార్య నగలు అమ్మి ఇచ్చిన డబ్బు తీసుకొని, మద్రాస్ వెళ్లి పోయాడు ఎన్టీఆర్. ఇక అక్కడినుండి వెనక్కు తిరిగి చూడలేదు. ఎన్నో రోజులు పస్తులతో, కష్టాలు పడ్డాడు. విజయాసంస్థ నాగిరెడ్డి, చక్రపాణిల ప్రోత్సాహంతో 'షావుకారు' అనే సినిమా కూడా ఒప్పుకుని నటిస్తాడు, ముందుగా షావుకారు, తర్వాత పల్లెటూరిపిల్ల చిత్రాలు విడుదలై, మంచిపేరువచ్చింది. అప్పుడే విజయా సంస్థ లో రెండుసంవత్సరాలు, వారు తీసే సినిమాల్లో హీరోగా చేస్తూ ఇలా ఒప్పందం చేసుకున్నారు మొదటి సంవత్సరం నెలకు 500- రూ.. జీతం, సినిమా కు 5000-లు పారితోషికం. అలాగే రెండవ సంవత్సరం నెలకు 750/-లు జీతం, సినిమాకు 7500/-లుగా. ఇక 'పాతాళభైరవి' లో సోలో హీరోగా నటించగా, సినిమా విడుదలై అనూహ్య విజయంతో ఎన్టీఆర్ దశ తిరిగింది . ఈ చిత్రంతోనే కథానాయకుడిగా నటించి, నేల టికెట్ ప్రేక్షకుల నుండీ బాల్కనీ వరకూ అందరి అభిమానం చూరగొన్నారు. అప్పటివరకు వుంటున్న జానపద కథలకు భిన్నంగా, రాజసౌధంలో వుండే ఓ రాజకుమారిని ఓ సామాన్యుడైన తోట రాముడు ప్రేమించి, రాజరికాన్ని ఎదిరించి, పెళ్లి చేసుకునే కథాంశం, రాకుమారి కోసం ప్రాణాలకు తెగించి హీరోచేసే సాహసాలు, 'నిజం చెప్పమంటారా అపద్దం చెప్పమంటారా ' అనే అమాయకపు మ్యానరిజం, ప్రేక్షకులలో ఒకటే చప్పట్లు, అది అప్పటికి ఇండస్ట్రీలో విప్లవాత్మాకం, అనికూడా చెప్పవచ్చు. అక్కడే హీరోపాత్ర సామాన్య ప్రేక్షకుల హృదయాలను తాకింది.ఇలా తొలి దశాబ్ద కాలంలోనే ఎన్నో సంచలనాలు, వినూత్న కథల చిత్రాలలో హీరోగా నటించి, వసూళ్లు లాభాలనే కాకుండా, సరికొత్త బాక్సాఫిస్ రికార్ధుల పరుగులు కూడా సృష్టించాడు.ఎన్టీఆర్ నట ప్రయాణంలో చేసిన పాత్రలు చిత్రాల గురించి కొన్ని విశేషాలను విశ్లేషించుకుందాం .. ముందుగా..

పౌరాణిక చిత్రాలలో ఎన్టీఆర్ :

ఎన్టీఆర్ నటించిన మొట్టమొదటి పౌరాణిక చిత్రం మాయారంభ, ఇందులో తాను పోషించిన మొదటి పౌరాణిక పాత్ర 'నలకూబరుడు'తర్వాత ఇద్దరు పెళ్ళాలు చిత్రంలో శ్రీకృష్ణుడుగా గెస్ట్ పాత్రలో నటించినా, జనానికి నచ్చలేదు. ఆ తర్వాత చరణదాసి చిత్రంలో గెస్ట్ పాత్రలోనే 'శ్రీరాముడిగా ' నటించగా ఆ పాత్ర ఆకట్టుకుంది.

1957లో పౌరాణిక పాత్రలో కృష్ణుడిగా వేసిన గెటప్ తోనే బాగా పాపులర్ అయ్యాడు, విజయా వారు కేవీరెడ్డి గారి దర్శకత్వంలో నిర్మించిన 'మాయాబజార్' చిత్రంలో కృషుడుగా పూర్తి నిడివి పాత్రలో నటించి, తెలుగువారి ఆరాధ్య దైవంగా హారతులందుకున్నాడు. తెలుగువారి ఇళ్లల్లో ఎన్టీఆర్ కృష్ణుడి ఫోటోలు పూజగదిలో కొలువైనాయి. ఈ సినిమా యావద్భారత సినిమా చరిత్రలోనే ఒక రికార్డు అయ్యింది. ఆవెంటనే భూకైలాస్ చిత్రంలో రాక్షసరాజు రావణుడిగా శివుని భక్తుడిగా అద్భుతంగా నటించి మెప్పించాడు.

సాంఘిక చిత్రాలలో... కూడా అనేక అంశాలు, విలువలు, బంధాలు , దరాచారాలపై వ్యతిరేకత వంటి కథాంశాలలో నటించి మెప్పించాడు..

1950 లో షావుకారు లో పల్లెటూరి నేపథ్యంలో వచ్చిన తొలి సాంఘిక చిత్రం, తర్వాత ఎన్నో చిత్రల కథల కు దారి చూపింది. ఇంకా కుటుంబ విలువలు అనుబంధాలతో గుండమ్మకథ, రక్తసంబంధం, ఆడపడుచు, చిట్టిచెల్లెలు, డ్రైవర్ రాముడు, ఉమ్మడి కుటుంబం, వరకట్నం, తల్లా పెళ్ళామా, కోడలు దిద్దిన కాపురం, బడిపంతులు, తాతమ్మకల,ఒక రకం కథలైతే, కన్యాశుల్కం, చింతామణి, తీర్పు, పిచ్చి పుల్లయ్య, తోడుదొంగలు వంటి సామాజిక అంశాలతో చిత్రాలు ఎవరు తీయగలరు..?

జానపద చిత్రాల్లో...

పాతాలభైరవి చిత్రం ఓ తోటరాముడు ప్రేమకథ. రాజమందిరంలో వున్న రాకుమారిని ఒక సామాన్యుడు, అమాయకుడు ప్రేమించటం అనే కథలు ఈ చిత్రంతోనే మొదలు. ఈ చిత్రం అద్భుత విజయం సాధించి, ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శించిన తొలి దక్షిణాది చిత్రం. ఈ చిత్రంలో తోటరాముడు చెప్పే " నిజం చెప్పమంటారా అబద్దం చెప్పమంటారా " అనే డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. జయసింహ, కంచుకోట, జయం మనదే, జగదేక వీరుని కథ, గులేబాకావళి కథ, బంధిపోటు వంటి విభిన్న తరహా జానపద కథల సృష్టి ఎన్టీఆర్ తోనే మొదలైనాయి.చారిత్రాత్మకం.. శ్రీకృష్ణదేవరాయలుగా, తెనాలి రామకృష్ణ, మహామంత్రి తిమ్మరుసు, చంద్రగుప్త మౌర్యుడుగా, సామ్రాట్ అశోకుడు , అక్బర్ పాదుషాగా , పల్నాటి యుద్ధం, బొబ్బిలియుద్ధం, (పాటల్లో గెస్ట్ గా అల్లూరి సీతారామరాజు, వీరపాండ్య కట్ట బ్రహ్మన, శివాజీ, నేతాజీ )చిత్రాలలో ఆయపాత్రల ఆహార్యం, రాజసం వర్ణింపతరమా!

ఇంకా వాల్మీకి, శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి,
బ్రహ్మర్షి విశ్వామిత్ర, శ్రీనాథ కవిసార్వభౌముడు, యోగివేమన, ఆది శంకరాచార్య, గౌతమ బుద్ధుడు వంటి కవులు సంఘ సంస్కర్తల పాత్రలు, కథాంశాలు, వారి వేషధారణ, గ్రాంధిక భాషలో సంభాషణలు, ఇలా నటించడమే ఒక సాహసం, భాష,పాత్ర పట్ల అవగాహనతొ పరకాయ ప్రవేశం చేయటం అదీ ఎన్టీఆర్ లో వున్న కళాతృష్ణ.ఇక చిరంజీవులు లో గ్రుడ్డివాడిగా, ఆరాధన లో మూగవాడిగా, కలసివుంటే కలదు సుఖం, గుడిగంటలు చిత్రాలలో అంగ వైకల్యం, అందవికారిగా రాజు పేద,లో చేసిన అభినయం ఒక్కసారి చూస్తే మరొక నటుడు అలాంటి పాత్రలు పోషించ సాధ్యమా అనిపిస్తుంది.ఒకేకుటుంబం, మాదైవం, మేలుకొలుపు కులగౌరవం, కుటుంబగౌరవం చిత్రాలలో విభిన్న పాత్రలతొ ఓ సందేశం..

తొలి కళాత్మక చిత్రం మల్లీశ్వరి..తొలి సస్పెన్స్, డిటెక్టివ్, సైంటిఫిక్, ఫాంటసీ, పూర్తి రంగులలో లవకుశ,తొలి పాన్ ఇండియా చిత్రాలు, ఎన్టీఆర్ నటించినవే,ఇక దొంగగా.. బంధిపోటు, మంచీ చెడు, భలేతమ్ముడు, గజదొంగ,కేడినెంబర్ వన్, యుగంధర్, దేవుడు చేసిన మనుషులు... పోలీస్ ఇన్స్పెక్టర్ గా నిప్పులాంటి మనిషి, కొండవీటి సింహం... ద్విపాత్రాభినయం లో అన్నాతమ్ములుగా , తండ్రీకొడుకులు గా సరికొత్త ఇండస్ట్రీ ఇమేజ్ సృష్టించిన చిత్రాలు.. రాముడు భీముడు, అగ్గిబరాటా, మంగమ్మ శపథం, మనుషులంతా ఒక్కటే, సర్దార్ పాపారాయుడు, బొబ్బిలిపులి, కొండవీటిసింహం, జస్టిస్ చౌదరి ఈ చిత్రాల్లో రెండు పాత్రలలో వాచకం, అభినయం, ఆహార్యం... ఏ ఒక్క పాత్రగాని, ఏ సినిమాలో కానీ ఏ రెండింటికీ ఎలాంటి సమీప సారూప్యాలు వుండవు.

స్త్రీ ఇతి వృత్తంగా...

దేవత, మాతృదేవత, దాసి, చరణదాసి, పుణ్యవతి, తల్లిప్రేమ ఆడబ్రతుకు, పెంపుడు కూతురు, కలవారి కోడలు, అమ్మాయిపెళ్ళి... ఇక 70 వ దశకంలో మారిన ప్రేక్షకుల అభిరుచుల కోసం...పూర్తిగా మాస్, కమర్షియల్, పాపులర్, ఇండస్ట్రీ రికార్డు క్రియేటర్ గా, వ్యాపారాత్మకంగా దూసుకుపోయిన చిత్రాల్లో...ఎదురులేని మనిషి, ఆటగాడు, వేటగాడు,యుగపురుషుడు, అడవిరాముడు, కలియుగ రాముడు.. డ్రైవర్ రాముడు, నాదేశం,చివరిగా రిటైర్డ్మే మిలిటరీ అధికారి, దేశభక్తుడిగామేజర్ చంద్రకాంత్ 72 ఏళ్ల వయసులో ఈ చిత్రంలో బరువైన6 పాత్రలు పోషించడం అద్వితీయం చిరస్మరనీయం .... ఇలా ఒకటేమిటి, ఎన్నో చిత్రాలలో నటించి, సాహసాలు చేయడం, నూతన వరవడి సృష్టించడం, నిరంతర చరిత్ర, పురాణాలూ, జీవితకథలు పరిశీలన, అధ్యయనం ద్వారానే ఇలాంటి చిత్ర నిర్మాణం సాధ్యం అయ్యింది.ఎన్టీఆర్ కు ఒక తమ్ముడు త్రివిక్రమ రావు, ఎన్టీఆర్ బసవరామ తారకం దంపతులకు 12 మంది సంతానం, వారిలో 8 మంది కొడుకులు, 4 కుమార్తెలు. ఎన్టీఆర్ చివరి దశలో సన్యాసం స్వీకరించాలని కలకత్తా రామకృష్ణ మఠం కెళ్ళి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అప్పుడే కాషాయం మీద దృష్టి మళ్ళింది. కానీ కాలం ఇచ్చిన తీర్పు, జీవితంలో వచ్చిన మార్పుతో సన్యాస జీవితం పుచ్చుకోలేక పోయారు. జీవితంలో ఎన్నో వైభవాలు, మరెన్నో కీర్తి శిఖరాలు. సినిమా రారాజుగా, రాజకీయ మహారాజుగా వెలుగొందారు. కానీ వ్యక్తిగత జీవితంలో ఎన్నో విశాదాలు, వివాదాలు, ప్రమాదాలు వెంటాడాయి.ఎక్కడా క్రుంగిపోలేదు.

కానీ... ఇంతటి ప్రజ్ఞావంతుడికి, ఎంతో ప్రతిష్టాత్మక భారత జాతీయ పురస్కారం "భారతరత్న" ఎన్టీఆర్ కు రావడం ఇంకా ఆలస్యం కావడం బాధాకరం."భారతరత్న" పురస్కారం తో ఎన్టీఆర్ ను గౌరవించడం భరతీయ కళామతల్లికే నీరాజనంగా సినీ పరిశ్రమ, అభిమానులు, తెలుగువారు కోరుకుంటున్నారు.ఇప్పుడు "2022-23 ఎన్టీఆర్ శతజయంతి సంవత్సరం.ఈ శత జయంతిని "ఎన్టీఆర్ శత జయంతి నామ సంవత్సరం" గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించాలని సవినయ సూచన.ఈ యేడు ఎన్టీఆర్ శత జయంతి ని సినీ సాంస్కృతిక ఉత్సవాలతో దేశ విదేశాల్లో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఎన్టీఆర్ తెలుగువాడు మాత్రమే కాదు, ఖండాంతరాలలో తెలుగుజాతి కీర్తిని, భారతీయ సంస్కృతిని చాటిన 'విశ్వనటుడు'.కావున ఇదే సరైన సందర్భంగా భారత ప్రభుత్వం స్వీకరిస్తే, ఎన్టీఆర్ కు "భారతరత్న" ప్రకటిస్తే, నిజమైన, ఘనమైన నివాళి అర్పించిన ఘనత వారికి దక్కుతుంది.

దేశంలో విశాల జాతీయ భావనలు మరింతగా పరిఢ విల్లుతాయి!

భరతజాతి పులకిస్తుంది!! తెలుగుజ్యోతి ప్రభవిస్తుంది!!!

**దాసన్నగారి కృష్ణమూర్తి..**
**అనంతపురము.**

## రైతులకు మోడీ ప్రభుత్వం బంపర్ ఆఫర్



న్యూఢిల్లీ ,జనవరి 17 :కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు రైతుల కోసం ఎన్నో పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చి అమలుచేస్తోంది. దీనిలో భాగంగా 2019లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్ ) పథకాన్ని ప్రారంభించి రైతులకు చేయూతనందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6,000 చొప్పున.. మూడు వాయిదాలలో రూ. 2,000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 12 వాయిదాల నగదును రైతులకు అందించగా.. ఇప్పుడు 13వ విడత పీఎం కిసాన్ నగదు కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ అందించేందుకు సిద్ధమవుతోందని పేర్కొంటున్నారు. పీఎం కిసాన్ నగదు 6000 వేల నుంచి మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి ఒకటిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో పీఎం కిసాన్ నగదును పెంచే యోచనలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. వివిధ మీడియా నివేదికల ప్రకారం ప్రభుత్వం ఖఓ-ఐమోంఔ పథకం కింద రైతులకు అందిస్తున్న వార్షిక ఆర్థిక ప్రయోజనాన్ని రూ. 8,000కి పెంచే అవకాశం ఉన్నట్లు పేర్కొంటున్నారు. 8వేలను అర్హులైన రైతుల ఖాతాలో 4 సమాన వాయిదాలలో పంపిణీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ఖఓ-ఐమోంఔ) స్కీమ్ ను 2019లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు ఆర్థికంగా చేయుతనందించేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించి, నేరుగా రూ. 6వేలను రైతుల ఖాతాల్లో జమచేస్తోంది.

ఉన్నత ఆర్థిక స్థితి కలిగిన వర్గాలు ఈ పథకం ప్రయోజనం పొందేందుకు అర్హులు కాదు.అన్ని సంస్థాగత భూమి హక్కుదారులు (సంస్థలు)రాజ్యాంగ పదవులను కలిగి ఉన్నవారు.. మాజీ, ప్రస్తుత మంత్రులు ? రాష్ట్ర మంత్రులు, లోక్‌సభ/ రాజ్యసభ/ రాష్ట్ర శాసనసభలు/ రాష్ట్ర శాసన మండలి మాజీ/ప్రస్తుత సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్‌ల మాజీ, ప్రస్తుత మేయర్‌లు, జిల్లా పంచాయతీల మాజీ, ప్రస్తుత అధ్యక్షులు అర్హులు కాదు.కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులు అర్హులు కాదు. (మల్టీ టాస్కింగ్ స్టాఫ్/ క్లాస్ ఎ౫/గ్రూప్ ఆ ఉద్యోగులు మినహా)నెలవారీ పెన్షన్ రూ. 10,000/ - లేదా అంతకంటే ఎక్కువ పొందుతున్న వారు అర్హులు కాదు. ఆదాయపు పన్ను చెల్లించిన వ్యక్తులందరూ అర్హులు కాదు.వైద్యులు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్ట్‌లు వంటి నిపుణులు, పలు ఉద్యోగాలు చేస్తున్నవారు అర్హులు కాదు.

# దేశంలో ఆర్థిక అసమానతలు

దేశంలో ఆర్థిక అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయో బయటపడింది. బ్రిటన్ కు చెందిన ఆక్స్ ఫామ్ సంస్థ సంచలన విషయాలు వెల్లడించింది. 70 కోట్ల భారతీయుల వద్ద ఉన్న సంపద కన్నా 21 మంది ధనవంతుల దగ్గర ఉన్న సంపదే ఎక్కువని తెలిపింది. దేశంలో 62 శాతం సంపద 5శాతం మంది భారతీయుల దగ్గరే ఉందని తెలిపింది. అత్యంత సంపన్నులైన 21 మంది భారతీయ బిలియనీర్లు 140 కోట్ల మంది భారతీయుల కంటే అదనపు సంపదను కలిగి ఉన్నారని తేలింది. ఆక్స్ఫామ్ ఇండియా యొక్క సరికొత్త నివేదిక ప్రకారం కరోనా మహమ్మారి ప్రారంభమైనప్పటి నుండి నవంబర్ చివరి సంవత్సరం వరకు భారతదేశంలోని బిలియనీర్ల సంపద 121% పెరిగింది. రోజుకు ఏకంగా రూ. 3608 కోట్లకు పెరిగింది.2021లో కేవలం 5% మంది భారతీయులు 62% పైగా పూర్తి సంపదను కలిగి ఉన్నారు ఆక్స్ఫామ్ ఇండియా యొక్క సరికొత్త నివేదిక "సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్: ది ఇండియా స్టోరీ" ప్రకారం 50% మంది దిగువ నివాసులు కేవలం 3% సంపదను కలిగి ఉన్నారు. . నివేదిక యొక్క ఫలితాలను సోమవారం స్విట్జర్లాండ్లోని దావోస్లోని ప్రపంచ ఆర్థిక చర్చా బోర్డులో పేర్కొన్నారు.. భారతదేశంలో 2020లో 102 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య 2022లో 166 మంది బిలియనీర్లకు ఎదుగుతున్నట్లు ఈ నివేదిక అదనపు పరిశీలనలో ఉంది. "భారతదేశంలోని 100 మంది సంపన్నుల మిశ్రమ సంపద ౨660 బిలియన్లకు ( 54.12 లక్షల కోట్ల రూపాయలు) చేరుకుంది. ఇది 18 నెలలకు పైగా పూర్తి యూనియన్ ఫండ్లకు నిధులు సమకూరుస్తుంది" అని నివేదిక పేర్కొంది. భారతదేశంలోని బిలియనీర్లు వారి మొత్తం సంపదపై వెంటనే 2% పన్ను విధించినట్లయితే అది దేశంలోని పోషకాహార లోపంతో బాధపడేవారి ఆహారం కోసం తరువాతి మూడేళ్లలో రూ. 40423 కోట్లకు సహాయపడగలదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాబోయే కేంద్ర ఆర్థిక వ్యవస్థల్లో సంపద పన్నును గుర్తుకు తెచ్చే "ప్రగతిశీల పన్ను చర్యలను" అమలు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను ఆక్స్ఫామ్ ఇండియా సూచించింది.ఆక్స్ఫామ్ ఇండియా సీఈఓ అమితాబ్ బెహర్ మాట్లాడుతూ "పేదలు అసమానంగా ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు. సంపన్నులతో పోల్చినప్పుడు ముఖ్యమైన గాడ్జెట్లు మరియు ప్రొవైడర్లపై అదనపు ఖర్చు చేస్తున్నారు. సంపన్నులపై పన్ను విధించే సమయం ఆసన్నమైంది. వారు తమ న్యాయమైన వాటాను చెల్లిస్తారని హామీ ఇచ్చారు. సంపద పన్ను వారసత్వపు పన్నును గుర్తుకు తెచ్చే ప్రగతిశీల పన్ను చర్యలను అమలు చేయాలని మేము ఆర్థిక మంత్రిని కోరుతున్నాము ఇవి అసమానతలను పరిష్కరించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయని సాంప్రదాయకంగా ధృవీకరించబడింది. 2012 నుండి 2021 వరకు భారతదేశంలో సృష్టించబడిన సంపదలో 40% కేవలం 1% నివాసితులకు కేవలం 3% సంపద మాత్రమే దిగువన ఉన్న 50%కి చేరిందని నివేదిక అసమానతలను ఎత్తి చూపుతోంది. యూనియన్ అధికారులు సంపన్నుల కంటే పేద మరియు మధ్యతరగతిపై ఎక్కువ పన్ను విధిస్తున్నారని నివేదిక పేర్కొంది. వస్తువులు కంపెనీల పన్ను (జీఎస్టీ)లోని మొత్తం రూ. 14.83 లక్షల కోట్లలో దాదాపు 64% 2021-22లో 50% దిగువ నివాసుల నుండి వచ్చింది. 2020 నుండి ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన 1% మంది మొత్తం కొత్త సంపదలో దాదాపు మూడింట రెండు వంతులను కలిగి ఉండడం గమనార్హం.. మానవాళిలో 90% దిగువన ఉన్న 7 బిలియన్ల ప్రజల కంటే ఆరు సందర్భాలలో వీరి సంపద ఎక్కువ కావడం గమనార్హం. బిలియనీర్ల సంపద రోజుకు 2.7 బిలియన్ డాలర్లు పెరుగుతోంది. అదే సమయంలో ద్రవ్యోల్బణం కనిష్టంగా 1.7 బిలియన్ సిబ్బంది వేతనాల్లో కోత విధిస్తోంది. ఇది భారతదేశంలోని నివాసితుల కంటే ఎక్కువ" అని నివేదిక పేర్కొంది.

## 40 శాతం సంపద ఒక్క శాతం మంది వద్దే !

ధనవంతుడే ధనవంతుడు అవుతున్నాడు. మధ్యతరగతి మరింత దిగువకు పడిపోతుంటే, పేదలు దారిద్ర్యంలో కూరుకుపోతున్నారు. ఆధునిక భారతంలో ఆర్థిక అసమానతలు తీవ్రమవుతున్నాయి. దేశంలో40.5 శాతం సంపద కేవలం జనాభాలో 1 శాతంగా ఉన్న సంపన్నుల వద్దే ఉన్నది. పేదలు మాత్రం మౌలిక అవసరాలనూ తీర్చుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అదే సమయంలో జీఎస్టీ వసూళ్లలో 64శాతం పేదలు కట్టిందే కావడం విస్మయపర్చే విషయం. 'సర్వైవర్ ఆఫ్ ది రిచెస్ట్' పేరుతో ఆక్స్‌ఫామ్ విడుదల చేసిన నివేదికలో ఈ సంచలన విషయాలు బయటపడ్డాయి. దావోస్, జనవరి 16: దేశంలో ఆర్థిక అసమానతలపై ఆక్స్‌ఫామ్ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం 1 శాతం మంది వద్దే 40 శాతం సంపద పోగుబడినట్టు వెల్లడించింది. పేదల వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉన్నట్టు పేర్కొన్నది. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో మూడింట రెండు వంతులు పేదలే చెల్లిస్తున్నారని వెల్లడించింది. సంపన్నులు చెల్లిస్తున్నది కేవలం 4 శాతమే అని తెలిపింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆక్స్‌ఫామ్.. 'సర్వైవర్ ఆఫ్ ది రిచెస్ట్' పేరుతో నివేదిక విడుదల చేసింది.

166కు చేరిన బిలియనీర్ల సంఖ్య..

ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. 2012- 2021 మధ్య భారత్‌లో సృష్టించిన సంపద 1 శాతం మంది చేతుల్లోకే వెళ్లింది. ఈ ఒక శాతం మంది గత రెండేండ్లలో సంపాదించిన ఆస్తి.. మిగిలిన జనాభా సంపాదించిన మొత్తం కన్నా రెట్టింపు. అడ్డుగున ఉన్న 50 శాతం మంది వద్ద కేవలం 3 శాతం సంపద ఉన్నది. ఒక్క 2022లోనే గౌతమ్ అదానీ సంపద 46 శాతం పెరిగింది. భారత్‌లో 2020లో 102 మంది బిలియనీర్లు ఉండగా, 2022 నాటికి ఆ సంఖ్య 166కు చేరింది. టాప్-100 కుబేరుల వద్ద 53.88 లక్షల కోట్లు..

ప్రస్తుతం టాప్ 100 సంపన్నుల వద్ద ఉన్న సంపద రూ. 53.88 లక్షల కోట్లు. ఈ మొత్తం కేంద్ర బడ్జెట్‌కు 18 నెలలకు సరిపడుతుంది. నివేదిక విడుదల సందర్భంగా ఆక్స్‌ఫామ్ ఇండియా సీఈవో అమితాబ్ బెహర్ మాట్లాడుతూ.. 'దురదృష్టవశాత్తు ధనవంతులకు మాత్రమే దేశం అన్నట్టు భారత్ తయారవుతున్నది. దళితులు, ఆదివాసీలు, ముస్లింలు, మహిళలు, అసంఘటిత రంగంలోకి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు' అని పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే అత్యంత ధనవంతులపై వెల్త్ ట్యాక్స్ విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి ఆక్స్‌ఫామ్ సూచించింది. ఆ ట్యాక్స్‌ను నేషనల్ హెల్త్ మిషన్‌కు మళ్లించాలని తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే..

170 కోట్ల మంది వేతనాలు ద్రవ్యోల్బణం కన్నా దిగువ స్థాయిలో ఉన్నాయి. కానీ, బిలియనీర్ల సంపద రోజుకు 2.7 బిలియన్ డాలర్ల చెప్పున పెరుగుతున్నది .ప్రపంచంలోని మల్టీ మిలియనీర్లు, బిలియనీర్లపై 5 శాతం పన్ను విధిస్తే 1.7 ట్రిలియన్ డాలర్లు సమకూరుతుంది. ఆ మొత్తంతో 200 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేయొచ్చు. ప్రపంచంలో ఆకలితో అలమటిస్తున్న జనాభాలో 60 శాతం మంది మహిళలు, బాలికలే ఉన్నారు.అనేక దేశాల్లో బిలియనీర్ల కన్నా పేదలే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు. ఈ అసమానతలకు ధనవంతులు, కార్పొరేట్లకు దశాబ్దాలుగా ఇస్తున్న పన్ను తగ్గింపులే కారణం.

నివేదికలోని కీలకాంశాలు

కరోనా ప్రారంభమైనప్పటి నుంచి 2022 నవంబర్ నాటికి దేశంలో బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగింది.

సంపన్నులకు విధించిన పన్ను కన్నా పేదలు, మధ్యతరగతిపై విధించిన పన్ను ఎక్కువ.

2021-22లో జీఎస్టీలో వసూలైన మొత్తం(రూ. 14.83 లక్షల కోట్లు)లో 64 శాతం (దాదాపు మూడింట రెండు వంతులు) దిగువన ఉన్న 50 శాతం మంది పేదలు కట్టిందే. మధ్యలోని 40 శాతం మంది 1/3 వంతు కట్టగా, టాప్ 10 సంపన్నులు కట్టిన జీఎస్టీ 4 శాతమే.

దేశంలోని ధనవంతులకు కార్పొరేట్ ట్యాక్స్, ఇతర ట్యాక్స్‌ల నుంచి మినహాయింపు దక్కుతున్నది. ఇతర ఇన్సెంటివ్స్ అందుతున్నాయి.

దేశంలోని టాప్ 100 మంది ధనవంతులకు 2.5 శాతం పన్ను గానీ, టాప్ 10 ధనవంతులకు 5 శాతం పన్ను గానీ విధిస్తే ఆ డబ్బుతో దేశంలోని 15 కోట్ల మంది పిల్లలను చదివించొచ్చు.

2017-2021 మధ్య పెరిగిన గౌతమ్ అదానీ సంపదపై ఒకసారి విధించే పన్నుతో రూ. 1.79 లక్షల కోట్ల నిధులను సేకరించవచ్చు. ఆ మొత్తంతో దేశంలోని ప్రాథమిక స్కూళ్లలో 50 లక్షల మంది టీచర్లకు ఏడాది పాటు జీతాలు ఇవ్వొచ్చు.

దేశంలోని బిలియనీర్లపై ఒకసారి 2 శాతం పన్ను విధిస్తే రూ. 40, 423 కోట్ల ఆదాయం వస్తుంది. ఆ డబ్బుతో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు వచ్చే మూడేండ్ల పాటు పౌష్టికాహారం అందించొచ్చు.

టాప్ 10 ధనవంతులపై ఒకసారి 5 శాతం ట్యాక్స్ విధిస్తే రూ. 1.37 లక్షల కోట్లు వస్తాయి. ఇది 2022-2023 బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (రూ. 86,200 కోట్లు), కేంద్ర ఆయుష్ శాఖ (రూ. 3,050 కోట్లు)కు కేటాయించిన నిధుల కన్నా ఎక్కువ.

# బడ్జెట్ సమావేశాలకు కసరత్తు

న్యూఢిల్లీ ,జనవరి 17:కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది.. బడ్జెట్ పత్రాలు ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు నిర్దిష్ట ఆర్థిక సంవత్సరం ముగింపు కోసం కేంద్రం రాబడి, వ్యయాలను కలిగి ఉంటాయి. బడ్జెట్ పత్రాలు అన్ని వనరుల నుంచి వచ్చే ఆదాయాలు, అన్ని కార్యకలాపాల ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకుంటాయి. నీతి ఆయోగ్, ఇతర సంబంధిత మంత్రిత్వ శాఖలతో సంప్రదించిన తర్వాత ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్ పత్రాలను తయారు చేస్తుంది. సాధారణంగా, పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను సమర్పిస్తారు. అయితే, ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 8న ముగిసే అవకాశం ఉంది.తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.గత సంవత్సరం మాదిరిగానే, 2023-24 బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి సమర్పించనున్నారు. ఈ సంవత్సరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ పత్రాన్ని సమర్పించనున్నారు. ముఖ్యంగా 2023-24 బడ్జెట్ సీతారామన్ ఐదవ కేంద్ర బడ్జెట్. ఆమె బడ్జెట్‌ను సమర్పించే ముందు రోజు మన ఆర్థిక మంత్రి సీతారామన్ జనవరి 31న పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను చదవనున్నారు.బడ్జెట్ తయారీ అనేది సంప్రదింపులు, ప్రణాళిక , అమలుతో కూడిన చక్కగా నిర్వచించబడిన ప్రక్రియను కలిగి ఉంటుంది. ఈ విషయాలను అమలు చేయడానికి నెలల సమయం పడుతుంది. బడ్జెట్ తయారీ కార్యకలాపాలు సాధారణంగా ఆగస్టు-సెప్టెంబర్‌లో ప్రారంభమవుతుంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి సరిగ్గా ఆరు నెలల ముందు దీనిని రెడీ చేస్తారు.బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా (జనవరి 31 నుంచి ఏప్రిల్ 6 వరకు) జరగనున్నాయి. తొలి విడతలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 10 వరకు, రెండో విడతలో మార్చి 6న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నట్టు సమాచారం. ఈ సమావేశాల తొలి రోజునే ఆర్థిక సర్వే నివేదికను ఉభయ సభల్లో ప్రవేశపెడతారని అధికారులు తెలిపారు. బడ్జెట్ సమావేశాల తొలి విడతలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసే తీర్మానంపై చర్చించనున్నారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌పై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం ఇస్తారని వెల్లడించారు.రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో వివిధ మంత్రిత్వ శాఖలకు నిధుల కేటాయింపులపై చర్చించడం.. బడ్జెట్‌కు ఆమోదం తెలపడం వంటివి చేపట్టనున్నారు.



మరోవైపు పార్లమెంటు కొత్త భవనం సెంట్రల్ విస్టా పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలను సెంట్రల్ విస్టా హాలులోనే నిర్వహించేందుకు భవనాన్ని సిద్ధం చేస్తామని నిర్మాణ సంస్థ పేర్కొంటోంది.ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నీతి ఆయోగ్ ఆర్థిక నిపుణులతో ప్రత్యేక సమావేశం జరిగింది. అభిప్రాయాలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. 2024 ఎన్నికలకు ముందు మోడీ సర్కార్ ప్రవేశపెట్టే చివరి బడ్జెట్ ఇదే. అందుకే...ఇంకాస్త ఎక్కువగా శ్రద్ధ వహిస్తున్నారు ప్రధాని. ఫిబ్రవరి 1వ తేదీన నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. నీతి ఆయోగ్‌తో పూర్తి స్థాయిలో చర్చించాక బడ్జెట్‌ను రూపొందిస్తారు. బడ్జెట్‌కు ఒక రోజు ముందు అంటే జనవరి 31న పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు.దేశ వార్షిక ఆర్థిక ప్రగతిని ఆర్థిక సర్వే ప్రతిబింబిస్తుంది. ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటికి సమాధానాలను అన్వేషిస్తుంది. ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వీ అనంత నాగేశ్వరన్ ఆర్థిక సర్వేను రూపొందిస్తారు. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి, రాబడి, ఖర్చులతో కూడిన సమగ్ర ఆర్థిక పత్రమే కేంద్ర బడ్జెట్. ఫ్రెంచ్ పదం బుగెట్టి నుంచి బడ్జెట్ ఆవిర్భవించింది. సంచి అని దీనర్థం. భవిష్యత్తులో రాబడి, ఖర్చుల అంచనాలను బట్టి బడ్జెట్‌ను రూపొందిస్తారు. బడ్జెట్ సెషన్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31వ తేదీన మొదలై.. ఏప్రిల్ 6న ముగియనున్నాయి. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఇదే విషయాన్ని ట్వీట్ ద్వారా వెల్లడించారు. దాదాపు 66 రోజుల పాటు 27 సార్లు సమావేశం కానున్నట్టు తెలిపారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గతేడాది ఆగస్టులో రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు ద్రౌపది ముర్ము. ఆ తరవాత లోక్‌సభ, రాజ్యసభలను ఉద్దేశిస్తూ బడ్జెట్ సమావేశాల్లో తొలిసారి ప్రసంగించనున్నారు. 66 రోజుల సమావేశాల్లో మధ్యలో కొన్ని రోజులు విరామం తీసుకోనున్నారు. ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకూ బ్రేక్ తీసుకుంటారు. ఈ గ్యాప్‌లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు మంత్రుల డిమాండ్‌లను పరిశీలించి వాటి ఆధారంగా రిపోర్ట్‌లు రూపొందిస్తుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి "ధన్యవాదాల తీర్మానం" ప్రవేశపెట్టాక బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడతారు. ఆ తరవాత యూనియన్ బడ్జెట్‌పై ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం చెబుతారు. ఇప్పటికే మంత్రులు కొన్ని డిమాండ్‌లను కేంద్రం ముందుంచారు. వీటిని మోడీ సర్కార్ పరిశీలిస్తోంది. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా వీటిపైనే దృష్టి సారించే అవకాశాలున్నాయి.

# సిసి రోడ్ల నిర్మాణానికి 3.40 లక్షలు నిధులు మంజూరు..



ఇబ్రహీంపట్నం, జనవరి17(ప్రజాపాలన ప్రతినిధి ): మండలంలోని 17 గ్రామాలకు గాను ఈజీఎస్ నిధుల నుంచి మూడు కోట్ల 40 లక్షల రూపాయలు సిసి రోడ్లు వేయుటకు గౌరవ కోరుట్ల శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మంజూరు చేసినట్లు ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా అమ్మక పేట గ్రామానికి 15 లక్షలు భర్తీ పూర్ 10 లక్షలు, డబ్బా 20 లక్షలు ఏర్దడి 20 లక్షలు ,ఎర్రపూర్ 15 లక్షలు ఫకీర్ కొండాపూర్ 20 లక్షలు, గోధుర్ 20 లక్షలు, ఇబ్రహీంపట్నం 30 లక్షలు, కేశవపూర్ 10 లక్షలు,కొత్తూరు 10 లక్షలు, కోమటి కొండాపూర్ 15 లక్షలు, మూలరాంపూర్ 35 లక్షలు, తిమ్మాపూర్ 20 లక్షలు, తిమ్మాపూర్ తండా 30 లక్షలు,వర్షకొండ 25 లక్షలు, వేములకుర్తి 25 లక్షలు, యామాపూర్ 20 లక్షలు, మంజూరైనట్లు వెల్లడించారు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎంపీపీ జాజాల భీమేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి కోఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి ఎంపీటీసీలు పడాల మమత తిమ్మని రాములు నాయకులు జాజాల జగన్ రావు దేశెట్టి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న శిఖం భూములని కాపాడాలి: ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జనవరి 17, ప్రజాపాలన: నస్పూర్ మండల కేంద్రంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములని, చెరువు శిఖం భూములని కబ్జాదారుల నుండి కాపాడాలని నస్పూర్ మండల తహసీల్దార్ జ్యోతి కి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూమండలంలోని నస్పూర్ శివారు నందు సర్వే నెంబర్ల లో గల 64, 72 లో ఎకరాలకు ఎకరాలు ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా కబ్జాలు చేస్తూ అక్రమ వెంచర్లు చేస్తూ కోట్ల రూపాయలు దండు కుంటున్నారని, ఇవి తెలియని ప్రజలు అమాయకంగా వ్యాపారుల మాటలు నమ్మి మోస పోతున్నారని అన్నారు. కొత్త చెరువులోని సర్వే నెంబర్ 67 పూర్తిగా చెరువు శిఖం అయినప్పటికి అందులో కూడా వెంచర్ వేసి ప్లాట్ల కోసం హద్దురాలు పాతి దర్జాగా అమ్మకాలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకి, చట్టలకు తూట్లు పొడుస్తూ అమాయక ప్రజలని, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు, సర్వే నెంబర్ 119లో రెండు ఎకరాలు ప్రభుత్వ ఐటిఐ కోసం బోర్డు పాతితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అట్టి బోర్డుని లేకుండా చేసి భూమిని కబ్జా చేయాలనీ చూస్తున్నారని ధ్వజమేతారు. అధికారులు ఇట్టి కబ్జాలపై వెంటనే స్పందించి కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాలుచిప్పకుర్తి శ్రీనివాస్,బచ్చలి ప్రవీణ్ కుమార్,పూరెళ్ళ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి: డివిజన్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించిన చేవెళ్ల ఆర్డిఓ వేణుమాధవ్ రావు




చేవెళ్ల జనవరి 17,(ప్రజాపాలన): అంధత్వ రహిత తెలంగాణను నిర్మించాలని, స్వప్నాన్ని సహకారం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు, గౌరవనీయులు ఆర్థిక ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శ్రీపతి శాంత కుమారి గారి ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ విజ్వి గారు సంచాలకులు ప్రజారోగ్యం జిల్లా కలెక్టర్ జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు చేవెళ్ల డివిజన్లోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో శ్రీ వేణుమాధవ్ రావు గారి అధ్యక్షతన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ టీ దామోదర్ మరియు డివిజన్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కంటి వెలుగు వైద్యాధికారులు సూపర్వైజర్లు అందరి సమక్షంలో కంటి వెలుగు ఏర్పాట్లు మరియు ప్రారంభోత్సవ సన్నాహకాలు ఏర్పాట్ల గురించి సమీక్ష జరిపారు. డివిజన్లోని అన్ని స్థాయిల అధికారులు పాల్గొన్నారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సకాలంలో జరిగేలా చూసుకొని రేపు ట్రైలర్ రన్ చేయలన్నారు. రేపు ఆలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆలూరు అంతారంలో శంకర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సింగాపురంలో మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చిలుకూరు మరియు మొయినాబాద్ చందన వెల్లి లోని చందనవెల్లీ మరియు షాబాద్ లోని మన్మరిలో రేపు ట్రయల్ రను జరుగుతుంది ఈ విషయంగా స్థానికంగా ఉండే ఎంపీడీవోలను ఎంపీపీ లను సర్పంచులను జడ్పిటిసి లను అన్ని రకాల ప్రజాప్రతినిధులను ఆహ్వానించమని తెలియపరిచారు .

# చేవెళ్ల మండల నివాసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎన్నిక




చేవెళ్ల జనవరి 17, (ప్రజా పాలన): బహుజన సాహిత్య అకాడమీ వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండల పరిధిలో ని అల్లవాడ ఎంపీటీసీ కమ్మరి సత్యనారాయణ చారిని ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మలగళ్ల మల్లేష్ గౌతమ్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. ఏ కార్యక్రమానికి ముఖ్య అథి తులుగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా రాష్ట్ర నలుమూలల నుండి వివిధ జిల్లాలనుండి మహనీయుల ఆలోచనల కోసం నిరంతరం కృషి చేస్తున్న కవులు, కళాకారులు, జర్నలిస్టులు, కార్మికులు కర్శకులు,ప్రొఫెసర్లు రాజకీయ వేత్తలు, సంఘసేవకుల ప్రతిభను గుర్తించి వారిని జాతీయ అవార్డులకు ఎంపిక చేసి ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మండలం అల్లవాడ ఎంపీటీసీ కమ్మరి సత్యనారాయణ చారికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ఎంపిక పత్రాన్ని అందించారు. మార్చి 12 న ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగే జాతీయ 6 వ కాన్ఫరెన్స్ లో అవార్డుల ప్రదానోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి 6 రాష్ట్రాల బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, అవార్డు గ్రహీత లు దాదాపుగా 15 వందల మంది హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేయనున్నట్లు వివరించారు. అవార్డు గ్రహీత లకుఎంపిక ప త్రాన్ని అందజేసిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ ముదిరాజ్, రాష్ట్ర కో కన్వినర్ విష్ణు, సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్టు కడమంచి ఆనంద్, రంగారెడ్డి జిలా కమిటీ సభ్యులు లక్ష్మణ్, బాలరాజ్, వడ్ల వెంకటాచారి, పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు ప్రక్రియ మూడు రోజుల్లో పూర్తి చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : జిల్లాలోని ఉపాధి హామీ కూలీల ఆధార్ సేకరణ మరియు నమోదు పనులను మూడు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డి ఆర్ డి ఓ కృష్ణన్ లతో కలిసి ఉపాధి హామీ కూలీల ఆధార్ నమోదు మరియు పెండింగ్ సోషల్ ఆడిట్ పేరాల పనులపై పనులపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల ఆధార్ సేకరణ మరియు ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను వేగవంతం చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో రాత్రి పగలు నిర్విరామంగా సంబంధిత ఆపరేటర్లు, టి ఏ లు, ఈసీలు, ఇతర టెక్నికల్ సిబ్బందితో పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అలాగే మండలాల వారిగా సోషల్ ఆడిట్ పెండింగ్ పేరాలను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 1216 సోషల్ ఆడిట్ పేరాలు పెండింగ్ లో ఉన్నాయని వారం రోజులలో ఇట్టి పేరాలను క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు , ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలోన్ల యూనిట్ల సంఖ్యను గణనీయంగా పెంచాలి: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు



కోరుట్ల, జనవరి 17 ( ప్రజాపాలన ప్రతినిధి ):జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు గారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మైనారిటీ లోన్లను ప్రకటించిన విషయం తెలిసిందే కానీ ప్రభుత్వం మంజూరు చేసినా యూనిట్లకు మరియు పేదరికంలో, నిరుద్యోగంతో అల్లాడుతూ ఎదైనా వ్యాపారం చేద్దాం అనుకుంటున్న ఆశావహుల సంఖ్యకు,మైనారిటీ లోన్ల కోసం అప్లికేషన్లు వచ్చిన సంఖ్యకు తారాస్థాయిలో వత్యాసం ఉన్నది.. జగిత్యాల జిల్లాకు 84 యూనిట్లు మంజూరు చేయడం అనేది చాలా బాధాకరం అని,దీని వల్ల చాలా మంది మైనారిటీలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు కావున యుద్ధప్రాతిపదికన లోన్ జగిత్యాల జిల్లాలో యూనిట్ల సంఖ్యను మూడువేల యూనిట్ల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం కేసీఆర్ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మైనారిటీలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లో 12% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ,కేసీఆర్ రాజకీయ లబ్ది కోసం ముందస్తు ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని పర్మిషన్ తెచ్చుకుని బీజేపీ ఆశీస్సులతో ముందస్తు ఎన్నికలకు పోవడం తద్వారా రెండో సారి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే.అదే విధంగా సీఎం కేసీఆర్ కు మరియు తెరాసలో ఉన్న మైనారిటీ ప్రజాప్రతినిదులకు మైనారిటీ రిజర్వేషన్ ,మైనారిటీ వర్గాల ఉన్నతి కోసం కృషి చేసే చిత్తశుద్ధి ఏ మాత్రం ఉన్న తక్షణమే రిజర్వేషన్ కల్పించేలా ఆమోదయోగ్యమైన రీతిలో చర్యలు ముమ్మరం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.ఏ నయిం, పట్టణ మాజీ కౌన్సిలర్ హమీద్ వసీం ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, పట్టణకార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సలీం, బారి, రిహాన్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# 1995-1996 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోరుట్ల, జనవరి 17 ( ప్రజాపాలన ప్రతినిధి ): కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకొని గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించుకొని అలనాటి రోజులను, మధుర జ్ఞాపకాలను తలచుకొంటూ ఆనందాలతో ఉప్పొంగిపోయారు.పాటలు పాడుతూ,ఆటలు ఆడుతూ సంతోషంగా గడిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి నర్సయ్య, శ్రీనివాస్,దేవయ్య, డి.పీ.ఓ నరేష్, జగదీశ్వర్, శ్రీనివాస్, సత్తయ్య, ప్రవీణ్, శివకుమార్ పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# బాదంపల్లి కేంద్రంగా అక్రమ ఇసుక దందా



జన్నారం, జనవరి 17, ప్రజాపాలన: మండలంలోని బాదంపల్లి కేంద్రంగా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. అధికారుల అండతో గోదావరి పరిసర ప్రాంతాల నుండి ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. గోదావరి పరిసర ప్రాంతాలనుండి జెసిబి లతో వందలాది ట్రాక్టర్లులతో ఇసుకను తోడేస్తున్నారు. ట్రాక్టర్లతో ఇసుకను తీసుకువచ్చి బాదంపల్లి, చింతలపల్లి, పొనకల్, శివారులలో డంపులగా వేసి ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. గోదావరి అక్రమ ఇసుక తీయడంతో గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రాంత గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్, అటవీ అధికారులు స్పందించి అక్రమా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను సీజ్ చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుచున్నారు. గోదావరి నుండి అక్రమ ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్ యజమానుడు లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు


## ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 17 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రోజు అనగా తేదీ 17-01-2023 మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం డాగ్ బంగ్లాలో నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో టి యు ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్ టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ . రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కారింగుల నరేందర్ గౌడ్ ముఖ్య అధ్యక్షులుగా హాజరైన ఈ సమావేశంలో చర్చించిన తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ఈ విధంగా ఉన్నాయి. 1), తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. 2), తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలాలలో 20% వాటాలు కేటాయించాలి. 3) ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి. 4) ఆరోగ్య భద్రత కార్డు కల్పించాలి. 5), తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పోస్టులలో 20% వాటా కేటాయించాలి. 6), తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు పథకం ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రకటించి మిగతా డబ్బులను ఉద్యమకారుల సంక్షేమానికి కేటాయించాలి. 7), దళిత బంధు పథకంలో ఉద్యమకారులకు , ప్రతి నియోజకవర్గంలో 20% వాటాలు ప్రకటించాలి. 8), పట్టణాలలో ఉన్న నిరుపేద తెలంగాణ ఉద్యమకారులకు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి. 9), గ్రామాలలో ఉన్న నిరుపేద తెలంగాణ ఉద్యమకారులకు ఒక ఎకరా ప్రభుత్వ భూమిని కేటాయించాలి. 10) ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులు గా గుర్తించి ప్రతీ నెలా 5,000/ ఎపింఛను ప్రకటించాలి. 11), పై డిమాండ్స్ తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించలేని, ఎడల, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ మొత్తం తిరిగి బిక్షాటన చేసైనా సరే తెలంగాణ ఉద్యమకారులను రక్షించుకుంటాం అని వారు అన్నారు.

## రైతుల పక్షాన ఉంటా మాస్టర్ ప్లాన్ రద్దుకు నాది భరోసా: ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, జనవరి, 16 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ శంకుల పల్లి, మోతే, నరసింగాపూర్ గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకులు, రైతులు, మహిళలు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసి మాస్టర్ ప్లాన్ లో భాగంగా వ్యవసాయ భూములను వ్యాపార, రీక్రియేషన్ మరియు ఇతర జోన్ ల నుండి తొలగించాలని వాటిని యదా విధిగా కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతుల భూములను జోన్ ల నుండి తొలగిస్తామని, మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

## బిజెపి నాయకులు కోన నరసింహారావు ఎంఆర్పిఎస్ నాయకులు శ్రీనివాస్ పరామర్శ



మధిర జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శ్రీను పరామర్శించిన బిజెపి నాయకులు కోన నరసింహారావుఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను ను అనారోగ్యంతో మధిర కె.వి.ఆర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న పరామర్శించిన బిజెపి జిల్లా నాయకులు కోన ఫౌండేషన్ చైర్మన్ కోన నరసింహారావు ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మా ఫౌండేషన్ నుంచి ఏటువంటి సహా సహకారాలు కానీ మ ఫౌండేషన్ ద్వారా అందిస్తామఅని వారు తెలిపారు

## రైతులను అదుకోవటంలో పూర్తిగా విఫలం అయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 17 ప్రజాపాలన ప్రతినిధి మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బి ఆర్ యస్ ప్రభుత్వం రైతులకు సంక్రాంతి పండుగ లోపు ప్రతి రైతుకు రైతు బంధు డబ్బులు జమ చేస్తాం అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పట్టి వరకు 3ఎకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే రైతు సహాయం డబ్బులు జమ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంది అన్నారు ఈ విషయం పై వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే పది రోజులో రైతులందరికీ రైతు బంధు డబ్బులు జమ అవుతాయి అని సమాధానం చెపుతున్నారు రైతులు ఇప్పట్టికే పొలాలు సాగు చేసుకొని వరి నాట్లు వేసుకుంటున్నారు సమయానికి కొంత మంది రైతులకు రైతు బంధు డబ్బులు జమ కాక పోవటంలో రైతులు ఆందోళన చెందుతున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బంధు డబ్బులు రైతు పంట సహాయం కోసం సరైన సమయంలో డబ్బులు జమ చేయటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు అలాగే రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయటం కొత్త రుణాలు మంజూరు చేయటంలో కూడా ప్రభుత్వం విఫలం అయ్యింది రైతులకు24గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం అని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది అనుకుంటే అంత కిడే జరుగుతుంది అన్నారు. రైతు బంధు పథకం ప్రవేశ పెట్టిన తరువాత రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ కాలేదు ప్రభుత్వం అందించే సబ్సిడీ పై వచ్చే పరికరాలు అన్ని బంద్ ఇంకా రైతులకు అందే అన్ని సబ్సిడీ రుణాలు బంద్ చేసిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ స్వర్గీయ వైయస్సార్ రాజశేఖర రెడ్డి పాలనలో రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేశారు. రైతులకు ఉచితంగా బోర్లు వేయించాడు మోటార్లు కూడా పంపిణీ చేసి రైతును రాజుని చేయాలని వ్యవసాయ నికి అవసరపడే ప్రతి వస్తువుకు సబ్సిడీ అందించి రైతులను అన్ని విధాలుగా అదుకొని రైతుల గుండెలో ఒక దేవుడిలా నిలిచి పోయిన మహా నాయకుడు గొప్ప ముఖ్యమంత్రి వైఎస్సార్ ఇప్పుడు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసి ఆర్ రైతులను అదుకోవటంలో పూర్తిగా విఫలం అయ్యాడు అన్నారు. ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి రైతులకు సకాలంలో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి వ్యవసాయ నికి అవసరం వచ్చే ప్రతి పరికరం సబ్సిడీ సై ఇవ్వాలి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేస్తాం రాబోయే ఎన్నికల్లో బి ఆర్ యస్ ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్పుతాం అని హెచ్చరిస్తున్నాం,

## ముగిసిన చర్ల పటేల్ గూడ సిపిఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 17 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండల కేంద్రం చర్లపటేల్ గూడ గ్రామంలో గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఎల్-3 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ముగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గీతారామిరెడ్డి లి లిఎంపీటీసీ ఆంజనేయులులిఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ క్రికెట్ క్రీడాకారులు,టోర్నమెంట్ నిర్వాహకులతో కలిసి టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి, సెకండ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న యువకులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి టోర్నమెంట్ విజయవంతం చేసినందుకు గ్రామ యువకులను అభినందించారు,రానున్న రోజుల్లో క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్,బ్యాంకు డైరెక్టర్ సుబురి జంగయ్య, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంది మైసయ్య,వార్డ్ సభ్యులు నవీన్ కుమార్ గౌడ్, జకుల మహిపాల్, అనికాల దశరథ,మహీందర్,బతుల శేఖర్,గ్రామ పెద్దలు పాండు రంగా రెడ్డి,కాలే బీరప్ప,గ్రామం యూత్ సభ్యులు పట్నం లింగం,గిరి, సంపత్ యాదవ్, ఇక్క శ్రీశైలం,కృష్ణా, శ్రీరాములు,టోర్నమెంట్ నిర్వాకలు సుధాకర్,శ్రీకాంత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అప్పన్న హస్తంగా సీఎంఆర్ఎఫ్ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం: జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



ప్రజాపాలన షాబాద్లి : ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అప్పన్న హస్తంగా అందించిప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. 6 మంది లబ్ధిదారులకు 2 లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన డప్పు పుష్పలత వెన్న ముక్క ఇబ్బందులతో సతమతమై ఆసుపత్రిపాలై చికిత్స పొందిన నేపథ్యంలో 36 వేలు , అనారోగ్యం పాలైన డప్పు లక్ష్మమ్మ 60000,గతంలో రోడ్డు ప్రమాదంలో త్రీవ్రంగా గాయపడి మృతి చెందిన మద్దూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య భార్య నరసమ్మకు 76 వేల, కే నర్సింలు కుటుంబానికి 60000 అనారోగ్యానికి గురైన బబ్బిలిగామ గ్రామానికి చెందిన యాదవ రెడ్డి కొడుకు పురుశోత్తమ రెడ్డికి 22 వేల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ నిధులను అందిస్తుందని తెలిపారు. ప్రతీ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షాబాద్ సహకార సంఘం చైర్మెన్ చల్లా శేఖర్ రెడ్డి, సర్పంచ్ పాండురంగా రెడ్డి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, సీనియర్ నాయకుడు శివప్ప, శివరాజ్ గౌడ్, మశ్చేందర్ గౌడ, కార్మిక విభాగం నాయకుడు రాందేవ్ యాదవ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలు ఆరు బయట మద్యం సేవించడం వల్ల గేదెలకు గాయాలు



జన్నారం జనవరి 17, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఆకతాయిలు ఆరుబయట మద్యం సేవించడం వల్ల కాళీ సీసాలు గుచ్చుకొని గేదెలకు తీవ్రంగా గాయాలు అవుతున్నాయి. ఆవులు గేదెలకి ఆకతాయిలు బయటి ప్రాంతాలలో బాటిల్స్ కాళీ సీసాలు తాగి విచ్చలవిడిగా పాడేయడం ద్వారా జంతువులకు గుచ్చుకొని నానా అవస్థలకు గురవుతున్నాయి. మండలంలోని గేదెలను పోషిస్తున్న యజమానులకు గేదెలకి సీసా వక్కలు కుచ్చుకోవడం వాటి వైద్యానికి చాలా డబ్బులు ఖర్చవుతునయాన్నారు. మండల గ్రామాల్లోని గేదెలను చూస్తే ఇబ్బందికరంగా ఉందన్నారు. యజమానులు గేదెల గాయాలు వల్ల చాలా బాధగా ఉన్నారు. వెంటనే స్థానికంగా ఉన్న అధికారులు స్పందించి ఆకతాయిలు తాగేటువంటి మద్యాన్ని సిట్టింగ్ రూములలో తాగే విధంగా ఏర్పాటు చేసినప్పటికీ, బయట మద్యం సేవిస్తే స్థానిక పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు జన్నారం మండల గ్రామ జంతు పోషణ యజమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్లు, మామిడి విజయ్, కిరణ్, మహేష్, హరి, సుభాష్, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి



మంచిర్యాల టౌన్, జనవరి 17, ప్రజాపాలన : నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మిక, ప్రజా, రైతు,సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు దళితుల పైన కులం, మతం, ప్రాంతం, ఆహార అలవాట్లు అంటూ అన్నింటి పై దాడులు పెరిగిపోయని, తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా కోటగిరి లో ప్రభుత్వ పాఠశాలలో శాస్త్రియత ను బోధించే మల్లికార్జున్ అనే టీచర్ పై మతోన్మాద గుండాలు మతం పేరుతో దాడి చేసి పాఠశాల నుండి గుడి తీసుకెళ్లి చాలా దారుణంగా అవమానించిన ఘటన దేశంలో మనకున్న రాజ్యాంగ హక్కులను కలరస్తూ, ఇలాంటి ముఖ దాడులకు పాల్పడుతున్నా వారిని ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయక పోవడం చాలా దారుణం అని మండిపడ్డారు. విద్యార్థిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేది ఒక ఉపాధ్యాయుడు కానీ అలాంటి ఉపాధ్యాయుడి పై దాడి చేయడం చాలా సిగ్గు చేటు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్, సంకె రవి, దూర్కే మోహన్, గుర్రాల రాజా, వేణు, మోతె జయకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడప రాణి పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత



మధిర రూరల్ జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మల్లారం గ్రామంలో పేద విద్యార్థిని స్వర్ణకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి:నిరుపేద విద్యార్థినికి సిపిఐ మాజీ రాష్ట్ర నాయకులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు సతీమణి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి చేతులమీదుగా మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఉన్న నాగేశ్వరరావు స్మారక స్తూపం వద్ద 40 వేల రూపాయల విలువ గల ల్యావ్ టావ్ ను మంగళవారం గొల్లమందల స్వర్ణకి అందజేశారు. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన గొల్లమందర స్వర్ణ ఇంజనీరింగ్ చదువుతోంది. ఆమెకు ల్యాప్‌టాప్ కొనడానికి ఆర్థికంగా స్వర్ణది పేద కుటుంబం కావడంతో స్వర్ణ తల్లిదండ్రులు గొల్లమందల ప్రభాకర్,లలితమ్మ మందడపు రాణిని సంప్రదించి మా కుమార్తె స్వర్ణ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ (కంప్యూటర్ సైన్స్)సానా ఇంజనీరింగ్ కాలేజీ కోదాడలో చదువుతుందని తన చదువుకి ల్యాప్‌టాప్ అవసరం ఉన్నదని అందుకు మా ఆర్థిక పరిస్థితితో ల్యాప్‌టాప్ కొనే స్థితిలో లేనందున స్వర్ణకి సహాయం చేయాలని విజ్ఞప్తి చెయ్యగా వెంటనే స్పందించి మందడపు రాణి మంగళవారం అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు జ్ఞాపకార్థగా స్వర్ణకి ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ,విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా చదువుల్లో మహిళలు ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, కుటుంబానికి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే త్వరలో ఎం.ఎన్.ఆర్(మందడపు నాగేశ్వరరావు)ట్రస్ట్ పేరుతో ప్రారంభిస్తున్నట్లు రాణి తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు భవిష్యత్తులో సహాయం అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## మేం స్ట్రైక్ లో ఉన్నాం.. పని చెయ్యం: పారిశుధ్య కార్మికులు



జన్నారం, జనవరి17, ప్రజాపాలన:జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు కుక్క సచిపోయింది తీసేయండి అంటే మాకు జీతాలు ఇవ్వలేదు మెం స్ట్రైక్ చేస్తున్నాం పని చేయమని ఘాటుగా సమాధానం చెబుతున్నారు ఇదేంటని సర్పంచి ని కార్యదర్శి ని అడుగుతే వాళ్ళు స్ట్రైక్ లో ఉన్నట్లు మాకు తెలియదు అని అంటూన్నారు. ఈ విషయం ఎంపిడిఓ అరుణారాణిని ఎంపిఓ రమేష్ కు తెలియజేయగా పంచాయితీ కార్యాలయానికి వచ్చి సర్పంచిని సమస్య అడిగి తెలుసుకున్నారు . మీకు పనిచేయడం ఇష్టం లేకపోతే పని మానేయండి కానీ స్ట్రైక్ లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పారిశుధ్య కార్మికుల ను హెచ్చరించారు. అంతేకాకుండా ఇక ముందు ఇటువంటివి మునుందు మళ్ళీ రిపీట్ కావద్దని అన్నారు. కార్యదర్శి మాటవిని ఎవరిపని వాళ్ళుచేసు కోవాలి అని సర్దిచెప్పిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లునురి సులోచన ఉపసర్పంచ్ పురంసెట్టి రవి. కార్యదర్శి వెంకట్ . పారిశుధ్య కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అజిత్.. రోడ్డు పక్కన ఇదేం అలవాటు!




తమిళ స్టార్ హీరో అజిత్ కుమారు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళ్లో సూపర్ స్టార్ అయిన అజిత్ కు తెలుగులోని విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులోనూ డబ్ అయి ఇక్కడ విడుదల అవుతుంటాయి. అజిత్ యాక్టింగ్ యాక్షన్ పర్ఫార్మెన్స్ కు చాలా మంది ఫ్యాన్స్ ఉంటారు. అంతకు ముంచి అజిత్ ఆటిట్యూడ్ కు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ఏకే స్టైల్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. తెల్ల గడ్డం మీసం తెల్ల జుట్టుతో ఫ్యాషన్ ఐకాన్ గా మారిపోయారు. అజిత్ అనగానే తన స్టైల్ తన ఆటిట్యూడ్ సింప్లిసిటీతో పాటు గుర్తుకు వచ్చేది లగ్జరీ సూపర్ స్పోర్ట్స్ బైక్. ఒకవైపు సినిమాల్లో బిజీ బిజీగా గడుపుతూనే వీలున్నప్పుడు స్పోర్ట్స్ బైక్స్ పై లాంగ్ డ్రైవ్ కు వెళ్లిపోతారు ఏకే. అలా వెళ్లినప్పుడు అక్కడి అజిత్ ఫ్యాన్స్ తీసే చాలా ఫోటోలు వైరల్ గా మారుతుంటాయి. తాజాగా మరోసారి బైక్ పై లాంగ్ డ్రైవ్ కు వెళ్లిన అజిత్ ఒక చోట ఆగి సాధారణ వ్యక్తిలా నీటి డ్రమ్ వద్ద చేతులు కడుక్కుంటుండగా ఎవరో అజిత్ ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. బైకర్ డ్రెస్ లో ఏకే అలా కనిపిస్తున్న ఫోటో కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాజాగా 'తునీవు' తెలుగులో 'తెగింపు' సినిమాతో సంక్రాంతి బరిలో నిలిచాడు అజిత్ కుమార్. ఈ సినిమాకు ఖాకీ ఫేమ్ హెచ్ వినోద్ దర్శకత్వం వహించారు. బ్యాంక్ రాబరీ నేపథ్యంలో వచ్చిన తెగింపు సినిమాలో మంజు వారియర్ సముద్రఖని వంటి వారు కీలక పాత్రలు పోషించారు. తెగింపు సినిమాకు తెలుగులో మిశ్రమ స్పందన లభించింది. ఫ్యాన్స్ ను అలరించే రీతిలో అజిత్ ను స్టైలిష్ గా మాస్ గా డైరెక్టర్ హెచ్ వినోద్ చూపించారు. తమిళంలోనూ అజిత్ సినిమాను మిశ్రమ స్పందన లభించింది.

# వీరసింహారెడ్డి.. సక్సెస్ తో వెలిగిపోతున్నారు




సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలైన బాలయ్య బాబు వీర సింహారెడ్డి సినిమా బాక్సాఫీసు వద్ద భారీ ప్రభంజనం సృష్టిస్తోంది. అఖండ సినిమా తర్వాత అదే రేంజ్ లో దూసుకెళ్తున్న ఈ సినిమా విడుదలైన నాలుగు రోజుల్లోనే 104 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు నిర్మాణ సంస్థ ప్రకటించింది. ఈ క్రమంలోనే వీర సింహారెడ్డి డైరెక్టర్ బాలకృష్ణ వీరాభిమాని గోపీచంద్ మలినేని.. నేడు బాలయ్య బాబును కలిశారు. సినిమా సక్సెస్ కావడంతో ఆయనను అభినందించారు. సినిమా హిట్ కొట్టడానికి కారణం బాలకృష్ణ యాక్టింగే అంటూ గోపీచంద్ మలినేని చెప్పారు. ప్రస్తుతం ఈ సినిమా ఇండియాలోనే కాకుండా దేశ విదేశాల్లోని థియేటర్లలలో కూడా హిట్ టాక్ తో నడుస్తోంది. వీర సింహారెడ్డి సినిమాలో బాలకృష్ణ యాక్టింగ్ యాక్షన్ సీక్వెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. బాలకృష్ణ సరసన శృతి హాసన్ మలయాళ భామ హానీ రోజ్ హీరోయిన్లుగా నటించారు. బాలకృష్ణ సోదరిగా వరలక్ష్మీ శరత్ కుమార్ నెగిటివ్ షేడ్ లో నటించి మెప్పించింది. దునియా విజయ్ విలన్ గా నటించారు. తమన్ సంగీతం అందించారు.

# మరో ప్రాజెక్ట్ మొదలెట్టిన మొదలెట్టిన మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. హిట్ ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా ఒకదాని తర్వాత ఒకటి సెట్స్ పైకి తీసుకొని వెళ్ళడం. వీలైనంత వేగంగా సినిమా షూటింగ్ కంప్లీట్ చేసి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడం చేస్తున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ లో అందరికంటే వేగంగా సినిమాలు చేస్తున్న హీరో అంటే మెగాస్టార్ చిరంజీవి అని చెప్పాలి. గత ఏడాది ఆచార్య గాడ్ ఫాదర్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిరంజీవి ఈ ఏడాది సంక్రాంతి బరిలో వాల్తేర్ వీరయ్యని రిలీజ్ చేశారు. ఈ మూవీ కమర్షియల్ హిట్ టాక్ ని సొంతం చేసుకుంది. అలాగే వంద కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయింది. లాంగ్ రన్ లో మూవీకి ఆదరణ ఎలా ఉంటుంద నేదాని మీద ఏ రేంజ్ సక్సెస్ అనేది తెలుస్తుంది. ఇదిలా ఉంటే వాల్తేర్ వీరయ్య రిలీజ్ హడావిడి పూర్తవగానే మెహర్ రమేష్ దర్శకత్వంలో చిరంజీవి నెక్స్ట్ చేయబోతున్న భోళా శంకర్ షూటింగ్ ని స్టార్ట్ చేసేశారు. మెహర్ రమేష్ 10 ఏళ్ళ తర్వాత మరల మెగా ఫోన్ పట్టుకొని మెగాస్టార్ చిరంజీవితో భోళా శంకర్ చేయబోతున్నాడు. ఆయన చివరిగా వెంకటేష్ తో షాడో అనే సినిమా చేయగా అది కాస్తా డిజాస్టర్ అయ్యింది. అయితే పదేళ్ళ తర్వాత మెహర్ రమేష్ టేకింగ్ స్కిల్స్ మీద నమ్మకంతో మెగాస్టార్ అతనికి అవకాశం ఇచ్చాడు. ఇక ఈ భోళా శంకర్ మూవీ తమిళంలో అజిత్ హీరోగా తెరకెక్కి సూపర్ హిట్ అయిన వేదాలం రీమేక్ గా తెరకెక్కుతుంది. సిస్టర్ సెంటిమెంట్ తో తెరకెక్కబోతున్న ఈ సినిమాలో చిరంజీవి చెల్లెలు పాత్రలో కీర్తి సురేష్ కనిపించబోతుంది. ఇక హీరోయిన్ గా తమన్నా నటిస్తుంది. సైరా నరసింహారెడ్డి తర్వాత మరోసారి ఈ సినిమాలో తమన్నా చిరంజీవితో రొమాన్స్ చేయబోతుంది. కమర్షియల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ సినిమాని మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నారు. వేదాలం మెయిన్ స్టోరీ లైన్ తీసుకొని చిరంజీవి కమర్షియల్ ఇమేజ్ కి తగ్గట్లుగా మార్పులు చేసి ఎంటర్టైనర్ గా ఈ సినిమా స్క్రిప్ట్ ని మెహర్ రమేష్ సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు మెహర్ రమేష్ అఫీషియల్ గా కన్ఫర్మ్ చేశాడు. నెక్స్ట్ వీక్ నుంచి షూటింగ్ షెడ్యూల్ స్టార్ట్ అవుతుందని తెలుస్తుంది.

# రష్మిక టాటూ వెనక టాప్ సీక్రెట్



నేషనల్ క్రష్ రష్మిక భారతీయ సినిమాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరు. బ్లాక్ బస్టర్ పుష్ప: ది రైజ్ లో అల్లు అర్జున్ సరసన శ్రీవల్లి పాత్రతో ఆకట్టుకున్న తర్వాత ఆమె గత సంవత్సరం వికాస్ బహ్ల్ ఎమోషనల్ డ్రామా గుడ్ బై తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. దీనిలో ఆమె లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ తో కలిసి నటించింది. రష్మిక తరచుగా ఫోటోషూట్లలో తన 'ఇర్రీప్లేసబుల్' టాటూను ప్రదర్శిస్తూ ఉంటుంది. ఇన్ స్టాలో తన అభిమానులు అనుచరులతో ఈ టాటూని పంచుకుంటుంది. అయితే తాజా ఇంటర్వ్యూలో తన కుడి చేతి మణికట్టు క్రింద 'ఇర్రీప్లేసబుల్' అనే పదాన్ని ఎందుకు టాటూగా వేయించుకుందో ఇన్నాళ్లు ఒక రహస్యంగానే మిగిలిపోయింది. కాలేజీ రోజుల్లో టాటూ అనేది బలమైన కోరిక. నేను దానిని సాధించాలనుకున్నాను. మా కాలేజీలో ఒక అబ్బాయి వచ్చి ఓహ్- అమ్మాయిలు కూడా టాటూలు వేయించుకోగలరా? అని అడిగాడు. చాలా బాధ కలిగింది. ఎందుకంటే అమ్మాయిలు సూదులు అంటే చాలా భయపడతారు.. అందుకే అతడు అలా అడిగాడు. కానీ నేను తిరుగుబాటుదారునిగా ఉన్నందున మీకు నేనేంటో చూపిస్తాను అని కసితో రగిలిపోయాను. ఆపై నేను టాటూ వేయించుకోవాలనుకున్నాను. కానీ నాకు ఎలా వేయించుకోవాలో నిజానికి తెలియనే తెలీదు. నాకు ఏం కావాలో స్పష్టంగా తెలీదు. నేను కూర్చొని ఆలోచిస్తున్నాను ఆపై నేను నేనుగా ఉండాలనే కోరికను కలిగి ఉన్నానని గ్రహించాను. నేను ప్రతి ఒక్కరిని నమ్ముతాను. మీ శక్తిని వేరొకరి శక్తితో భర్తీ చేయలేరు. మరెవరూ మీరు కాలేరు. మీరు ఇతరులను భర్తీ చేయలేరు. మనమందరం మన సొంత మార్గాలలో వెళ్లాలి. కాబట్టి నేను టాటూను వేయించుకుని అందరికీ చూపించాలనుకున్నాను. ప్రజలకు గుర్తు చేయాలనుకున్నాను! అని సుదీర్ఘమైన క్లాస్ తీస్కుంది రష్మిక. కెరీర్ మ్యాటర్ కి వస్తే... సిద్ధార్థ్ మల్హోత్రా సరసన మిషన్ మజ్నులో రష్మిక తదుపరి కనిపించనుంది. రష్మిక అంధ బాలికగా నటిస్తున్న స్పై థ్రిల్లర్ చిత్రం జనవరి 20 నుండి నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం కానుంది.

# భర్త పిల్లలతో అనసూయ పతంగుల పండగ



జబర్దస్త్ యాంకర్ అనసూయ భరద్వాజ్ కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. సకుటుంబ సమేతంగా అనసూయం రాజసూయం అంటూ అభిమానులు ఈ ఫోటోలకు కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. దశాబ్దం పైగానే టెలివిజన్ వ్యాఖ్యాతగా.. పెద్దతెర సహాయ నటిగా రాణించిన అనసూయ భరద్వాజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ -కామెడీ నైట్స్ వంటి అనేక కామెడీ షోలతో బోలెడంత పాపులారిటీ దక్కించుకున్న అనసూయ క్షణం- రంగస్థలం- పుష్ప: ది రైజ్ వంటి చిత్రాలలో అత్యుత్తమ నటప్రదర్శనతో కట్టిపడేసింది. లక్షలాది మంది హృదయాలను అనసూయ గెలుచుకుంది. ఇదే కాకుండా అనసూయ యాక్టివ్ సోషల్ మీడియా యూజర్. తన అభిమానులతో నిరంతరం సన్నిహితంగా ఉండటానికి తరచుగా తన వృత్తిగత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫోటోషూట్లను షేర్ చేస్తుంటుంది. తాజాగా అనసూయ సకుటుంబ సమేతంగా జరుపుకున్న సంక్రాంతి వేడుకల నుండి కొన్ని స్నాప్ లను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. అనసూయ తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతిని ఎంతో ఆహ్లాదంగా జరుపుకుంది. పిల్లలతో కలిసి పతంగులు ఎగురవేసింది. వీటి నుంచి కొన్ని మరపురాని అరుదైన మూవ్ మెంట్స్ ని తన అభిమానులతో పంచుకుంది. ఫోటోలలో అనసూయ నారింజ రంగు కాటన్ చీరలో కనిపించింది. కాంట్రాస్ట్ పింక్ ఫుల్ స్లీవ్ బ్లౌజ్ తో అనసూయ ఎంతో అందంగా కనిపించింది. వైట్ టోపీ బ్రౌన్ షేడ్స్ అదనపు ఆకర్షణ. అనసూయ తన భర్త భరద్వాజ్ సహా పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేయడం మొక్కజొన్న తినడం ఆట స్థలంలో పిల్లలతో ఆడుకోవడం కన్నులపండుగను తలపించింది. ఆమె తన లేటెస్ట్ లుక్ లో అందంగా కనిపించడంతో నెటిజనులు పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# మెగాస్టార్ ను లైట్ తీసుకున్న సుమ..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి అంటే అందరికి ఎంతో ఇష్టం. స్వయంకృషితో పైకొచ్చిన ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని చాలా మంది హీరోలుగా వచ్చారు. పదేళు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన చిరు మళ్లీ ఇప్పుడు తన మునుపటి ఫాం ను కొనసాగిస్తున్నాడు. రీసెంట్ గా సంక్రాంతి కానుకగా వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా 3 రోజుల్లో 100 కోట్లు వసూళ్లను సాధించి బాక్సాఫీస్ పై చిరంజీవి సత్తా ఏంటో చూపిస్తుంది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ అన్ని చిరు స్పెషల్ ఇంట్రెస్ట్ మీద చేసినట్టు అనిపిస్తుంది. అదే క్రమంలో సుమ కొత్త షో సుమ అడ్డాకు చిరు గెస్ట్ గా వచ్చారు. మెగాస్టార్ చిరంజీవి గెస్ట్ గా వచ్చిన మొదటి టాక్ షో ఇదే అని చెప్పొచ్చు. చిట్ చాట్ లో భాగంగా చిరు ఈ మధ్య తన సినిమాల గురించి కొన్ని లీక్స్ ఇస్తున్నారు. దాని గురించి సుమ చిరు లీక్స్ ఏమైనా ఉన్నాయా అని అడిగింది. అయితే మెగాస్టార్ దానికి సమాధానంగా సుమ గురించే ఒక లీక్ ఇచ్చారు. అదేంటి అంటే సుమకి 3 ఏళ్లుగా బర్త్ డే విషెస్ మెసేజ్ పెడుతున్నా తనకు రిప్లై ఇవ్వలేదని అన్నారు చిరు. 3 4 ఏళ్లుగా సుమకి హ్యాపీ బర్త్ డే గాడ్ బ్లెస్ యు స్టే బ్లెస్డ్ అంటూ తాను మెసేజ్ చేస్తున్నా సుమ కనీసం రిప్లై ఇవ్వలేదని అన్నారు చిరు. చిరంజీవి మెసేజ్ పెడితే దానికి రిప్లై ఇవ్వని ఏకైక వ్యక్తి సుమనే అంటూ చిరు చెప్పారు. దానికి సుమ వివరణ ఇస్తూ చిరంజీవి గారు తనకు మెసేజ్ చేసారని ఊహించలేదు. నెంబర్ కూడా క్రాస్ చెక్ చేసుకోలేదు. 2022లో ఓ ఈవెంట్ లో కలిసి చిరు ఆ విషయాన్ని చెబితే అప్పుడు సుమ చాలా సంతోషించిందట. అప్పుడు సుమ చిరుకి సారీ చెప్పిందని అన్నారు. స్టార్ యాంకర్ గా సుమ స్మాల్ స్క్రీన్ పై తన స్థానం పర్మినెంట్ చేసుకుంది. అయితే సుమకి కచ్చితంగా అది చిరు నెంబర్ అని తెలియదు కాబట్టే మెగాస్టార్ మెసేజ్ లకు రిప్లై ఇచ్చి ఉండదని ఆడియన్స్ కూడా కన్విన్స్ అయ్యారు. సుమ అడ్డాలో మెగాస్టార్ మెగా సందడి ఆ షోకి సూపర్ క్రేజ్ తీసుకొచ్చింది. ఇక ఓ పక్క సంక్రాంతి విన్నర్ గా చిరు బాక్సాఫీస్ పై తన దూకుడు చూపిస్తున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989